# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 10 జనవరి 2025 | ■ 11 పేజీలు


## 'ముక్కోటి'కి ముస్తాబు...

హిందూ సంప్రదాయంలో దాదాపు ప్రతీ పండుగను చాంద్రమానం ప్రకారం జరుపుకొంటారు. అయితే వైకుంఠ ఏకాదశిని మాత్రం సూర్యుడి ఆధారంగా జరుపుకోవడం విశేషం. దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి సూర్యుడు ప్రవేశించిన రోజే ముక్కోటి ఏకాదశిని నిర్వహిస్తారు. ఈ పర్వదినం నాడే ముక్కోటి దేవతలంతా విష్ణువును దర్శించుకోవడానికి ఉత్తర ద్వారం ద్వారా వెళ్లినట్లు పురాణాలు చెబుతున్నాయి.





పత్తికి మద్దతు ధర కల్పించాలని ఆందోళన చేస్తున్న రైతులు (ఫైల్)

10

# పత్తి తేనె పూసిన కత్తి

## దూది రైతుల దుఃఖం

■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ జిన్నింగ్ మిల్లుల్లో పత్తి నాణ్యతను నిర్ణయించేది దళారులే
■ దళారుల గుప్పిట్లో అధికారులు ■ మద్దతు ధర రూ.100 తగ్గించిన సీసీఐ
■ పత్తి ఏరితే కిలోకు రూ.18 డిమాండ్ ■ దిక్కుతోచని స్థితిలో పత్తి రైతు..
■ ఊరించి.. ఉసూరుమనిపించి.. ■ పత్తి ధర తగ్గడంపై అనుమానాలు
■ తెల్ల బంగారం ధరలు పతనమవడంతో తల్లడిల్లిపోతున్న రైతులు
■ మంచిర్యాల జిల్లా తాండూర్‌లో కాస్తున్నారని రైతుల ఆందోళన

తెల్ల బంగారం రైతులను నిండా ముంచేసింది. పంట పూత దశ నుంచి మొదలైన వానలు పిందె, పూత, కాయ దశల్లోనూ ఆగకపోవడం దిగుబడులు ఆశించనంగా రాకపోవడం వచ్చిన కొద్ది పాటి పంటైనా అమ్ముకుందామంటే.. మార్కెట్‌లో కొద్ది రోజులుగా సరైన మద్దతు ధర లేక రైతులు ప్రయాసపడుతున్నారు.

**పత్తి రైతు గోస.. మద్దతు కోసం ప్రయాస**



పత్తి రైతులను నిండా ముంచుతున్న బ్రోకర్లు

### దళారుల చేతిలో తెల్ల బంగారం

అమ్మబోతే అడవి.. కొనబోతే కొరవి అన్న చందంగా మారింది పత్తి రైతుల పరిస్థితి.. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునే సమయంలో సీసీఐ ధర తగ్గించి షాక్ ఇచ్చింది. క్రమంగా పత్తి రైతు ఆశలు అడియాశలవుతున్నాయి. మార్కెర్‌లో ప్రస్తుతం మద్దతు ధర రూ.7,521 దక్కే పరిస్థితి లేకపోగా, ఇప్పటికే తల్లడిల్లుతున్న రైతులకు ప్రస్తుతం సీసీఐ నుంచి చేదు కలిగించే వార్త అందింది. ప్రస్తుతం చేతికొచ్చే పత్తి ముందటిలా నాణ్యత కలిగి ఉండదని పేర్కొంటూ సీసీఐ క్వింటాలుకు రూ.50 తగ్గిస్తూ రూ.7,471 మాత్రమే ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ విషయంలో రైతుల నుంచి ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. మార్కెట్‌లో ఇప్పటి వరకు దిగుబడి అంచనా ప్రకారం సగానికి పైగా రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ధర తగ్గుముఖం పడుతుండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. మరో పక్క రైతులు తెచ్చిన పత్తి కొనాలా వద్ద అనేది వ్యాపారి దయాదాక్షిణ్యాలపైనే ఆధారపడి నడుస్తోంది. వ్యాపారులు ఇచ్చే కమీషన్లకు ఆశపడి వారి చెప్పిందే వేదంగా అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.







● 3లో

మంచిర్యాల జిల్లాలో..

# హెచ్ఎంపీవీ లేదు

- ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు..
- సోషల్ మీడియాలోని వదంతులను నమ్మొద్దు
- మాస్క్ ధరించి వ్యాధుల నుండి రక్షణ పొందాలి
- మంచిర్యాల డీఎంఅండ్‌హెచ్ఓ హరీష్ రాజ్ వెల్లడి



జిల్లాలో హెచ్ఎంపీవీ ప్రమాదం లేదని డీఎంహెచ్ఓ డాక్టర్ హరీష్ రాజు వెల్లడించారు. కానీ ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని ఆయన కోరారు. మాస్క్ ధరించి బ్యాక్టీరియాల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ తెలిపారు. హెచ్ఎంపివి వైరస్ వ్యాప్తి నియంత్రణపై ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. హెచ్ఎంపివి వైరస్‌కు సంబంధించి జిల్లాలో ఎలాంటి కేసులు నమోదు కాలేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని ఆయన పేర్కొన్నారు.

మెరుగైన వైద్య సేవలు

## అందించేందుకు చర్యలు

ప్రజలకు మరింత మెరుగైన, వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలను కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్‌తో కలిసి సందర్శించారు.





● 11లో

## క్రీడలతో మానసిక ప్రశాంతత

■ అట్టహాసంగా పోలీసు క్రీడలను ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ
■ క్రీడల వల్ల శారీరక దృఢత్వాన్ని సాధించవచ్చు ■ కలెక్టర్ రాజర్షి షా
■ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి ■ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం
■ మూడు రోజులపాటు కొనసాగనున్న క్రీడా పోటీలు
■ వాలీబాల్, క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచిన కలెక్టర్, ఎస్పీ

ఎల్లంపల్లి ప్రాజెక్టులో

## మొసళ్ల సంచారం

చేపల వేటకు వెళ్లేందుకు జంకుతున్న మత్స్యకారులు



ఇందాని జిన్నింగ్ మిల్లులో

## భారీ అగ్ని ప్రమాదం

పది క్వింటాళ్ల పత్తి దగ్ధం - సుమారు 75వేల ఆస్తి నష్టం



ఆదిలాబాద్ ఇన్‌చార్జ్

## డీఈఓగా వేణుగోపాల్

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



## స్వయం సహాయక సంఘాల మహిళల
# ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ - శిక్షణ పూర్తి చేసుకున్న వారికి టూల్ కిట్లు, ధృవపత్రాలు అందజేత

**మంచిర్యాల, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఆర్.ఎస్.ఈ.టి.ఐ.) ఉట్నూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జూట్ బాగ్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కిషన్, ఆర్.ఎస్.ఈ.టి.ఐ. సంచాలకులు మహమ్మద్ గౌస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక పథకాల ద్వారా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ఆర్.ఎస్.ఈ.టి.ఐ. - ఉట్నూర్ ఆధ్వర్యంలో 2 బాచ్లకు జూట్ బాగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జన్నారం మండలంలో నవంబర్ 26, 2024 నుండి డిసెంబర్ 8, 2024 వరకు 13 రోజుల పాటు మొదటి బ్యాచ్ లో 35 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు నిర్వహించిన శిక్షణ పూర్తి చేసుకున్న వారికి టూల్ కిట్లు, ధృవపత్రం అందించడం జరిగిందని తెలిపారు. 2వ బ్యాచ్లో లక్షెట్టిపేట మండలంలో డిసెంబర్ 30, 2024 నుండి జనవరి 11, 2025వ తేదీ వరకు 35 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపార అభివృద్ధికి ప్రభుత్వం తరుపున బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని, ఉత్పత్తులను తయారు చేసి నిర్ణీత ధరతో విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూట్ సంచుల వినియోగాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రత్యామ్నాయంగా జూట్ సంచులను ఉపయోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జూట్ సంచుల ఉత్పత్తి ఉత్పాదకతను పెంపొందించి ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని, నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేందుకు సమన్వయంతో పని చేయాలని, లక్ష్యసాధన దిశగా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ జె.డి.ఎం. రాంచందర్, శిక్షకులు శ్రీనివాస్, ఆశన్న, సతీష్, స్వర్ణలత, గురువయ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ఫోక్ గ్రూప్ డ్యాన్స్‌లో
# రాష్ట్రంలో ద్వితీయ స్థానం



**ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రస్థాయిలో జరిగిన యువజనోత్సవాలలో ఆదిలాబాద్ పట్టణంలోని ఆర్ట్స్ అండ్ కామర్స్ విద్యార్థులు, ఫోక్ గ్రూప్ డాన్స్‌లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో వారికి పుష్పగుచ్ఛం అందించారు. ప్రిన్సిపల్ డా.అతీక్ బేగం, వైస్ ప్రిసిపాల్ రఘు గణపతి, సూపెర్డెంట్ కరుణాకర్ కొరియోగ్రాఫర్ దత్తు విద్యార్థులని అభినందించారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది గోపాల్, స్వప్న, అనిత, సంతోషిని, భువన పాల్గొన్నారు.

# 18 వరకు పీజీ పరీక్ష ఫీజు చెల్లించాలి

**బెల్లంపల్లి, జనవరి 9 (ప్రభాత సమాచారం)**



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో పీజీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ చదువుతున్న ఎంకాం, ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు ఈనెల 18వ తేదీ లోపు మొదటి సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్ గురువారం కోరారు. పరీక్ష ఫీజుతో పాటు యూనివర్సిటీ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్, స్టూడెంట్ రికగ్నైజేషన్, స్టూడెంట్ వెల్ఫేర్ ఫండ్, ఫీజులు ఆన్లైన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

# ఉత్తమ ఫలితాలు వచ్చేలా కృషి చేయాలి



### జిల్లా విద్యాశాఖ అధికారి రామరావు

**ముథోల్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉత్తమ ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా డిఇఓ రామరావు అన్నారు. నియోజకవర్గం కేంద్రమైన ముథోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో పలు విషయాలపై చర్చించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యా ర్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వెనుకబడుతున్నటు వంటి 10వ తరగతి విద్యార్థులను ప్రత్యేక తరగతుల ద్వారా వారిని ప్రోత్సహించాలని, సూచించారు. బడికి రాని విద్యార్థుల ఇండ్లను సందర్శించి వారి తల్లిదండ్రుల తో మాట్లాడి వారిని బడికి వచ్చే విధంగా వారందరినీ 10వ తరగతిలో ఉత్తీర్ణులు కావడానికి కృషి చేయాలన్నారు. ఈయన వెంట సెక్టోరియల్ ఆఫీసర్ రాజేశ్వర్, లింబాద్రి ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

# ఇందాని జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం





**వాంకిడి, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఇందాని ఎక్స్ రోడ్డు వద్ద గల ఆర్బీ జిన్నింగ్ మిల్లులో గురువారం అగ్నిప్రమాదం సంభవించింది. ఉదయం జిన్నింగ్ మిల్లులో పత్తి అన్లోడ్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగి జిన్నింగ్ మిల్లులో నిల్వ ఉన్న పత్తి కుప్పకు అంటుకుంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చే లోపే స్థానిక సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపు చేశారు. భారీ నష్టం జరగకుండా నివారించారు. అగ్ని ప్రమాదంలో పది క్వింటాళ్ల పత్తి దగ్ధం కాగా దాని విలువ సుమారు రూ. 75 వేల వరకు ఉంటుందని సీపీఓ పణలాల్ పేర్కొన్నారు.




# పోలీసుల పనితీరును ఆన్‌లైన్‌లో తెలియజేయాలి

### క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం

**ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
పోలీసుల పనితీరును ఆన్‌లైన్‌లో తెలియజేయాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్‌ను తెలియజేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా సిటిజన్ ఫీడ్బ్యాక్ క్యూఆర్ కోడ్‌ను ప్రారంభించారు. ఇందులో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్ సిబ్బంది సమక్షంలో ప్రజా అభిప్రాయంకు సంబంధించిన క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇదివరకు రాష్ట్ర పోలీసుల సేవలపై ఔట్సోర్సింగ్ సిబ్బంది కాల్స్ ద్వారా సేకరించి ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించేవారు. ప్రస్తుతం పిటిషన్ ఎఫ్ఐఆర్ ఈ చలాన్ పాస్పోర్ట్ ధ్రువీకరణ, ఇతర అంశాలపై పోలీసు అధికారుల ప్రతిస్పందన ప్రవర్తన వారి అభిప్రాయాలను నమోదు చేయవచ్చును. పోలీస్ స్టేషన్లో, అధికారులు సేకరించిన అభిప్రాయాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లో రేటింగ్ చేయబడతారని తెలియజేశారు. ఈ అభిప్రాయ సేకరణను సరికొత్త నూతన సాంకేతికత క్యూఆర్ కోడ్ ద్వారా నవీకరించబడిందని తెలియజేశారు. ఇంతకు ముందు పద్ధతిలో లేనటువంటి పోలీసు సేవలు పిటిషనర్, బాధితులు తమ అభిప్రాయాన్ని ప్రస్తుతం సులభంగా అందించడానికి ఇలాంటి ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ క్యూఆర్ కోడ్ ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్‌లలో ప్రజలకు సులభంగా కనిపించే విధంగా రిసెప్షన్ సెంటర్, స్టేషన్ హౌస్ అధికారి రూమ్‌లో, ప్రజలు వేచి ఉండే గదిలో, బయటి ప్రవేశ ద్వారం వద్ద అందుబాటులో ఉంటుందని తెలిపారు. సిబ్బంది అందరికీ ఇలా ఈ పోస్టర్లు చెరిగిపోకుండా దెబ్బతినకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై తప్పుడు కేసులతో వేధించడం సరికాదు : తోట్ల మల్లేష్

**పొన్కల్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
వాస్తవాలను వెలికితీస్తున్న జర్నలిస్టులను తప్పుడు కేసులు బనాయిస్తూ వేధించడం సరికాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తోట్ల మల్లేష్ అన్నారు. జన్నారం మండలంలో ఫారెస్ట్ అధికారులు తప్పుడు కేసులతో వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జన్నారం మండలం మహ్మదాబాద్ సమీపంలోని కడెం ఉప కాలువలో పడి ఉన్న జింక మృత కళేబరం వార్తను ప్రసారం చేసిన రిపోర్టర్ రాజేష్‌పై కక్ష్యపూరితంగా వ్యవహరించి తన కింది స్థాయి సిబ్బందితో తప్పుడు వార్త అంటూ అసత్య ప్రచారం చేసి ఫిర్యాదు చేయించడం గర్హనీయమని అన్నారు. ప్రభుత్వానికి –ప్రజలకు మధ్య వారధిలా వ్యవహారిస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న జర్నలిస్టులను తప్పుడు కేసులతో బెదిరించాలనుకోవడం హేయమైన చర్య అని, అసలు అక్కడ ఉన్న జింక కళేబరం ఏమైంది, జింక మృతికి గల కారణాలపై అటవీ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తు వన్యప్రాణులను రక్షించలేక పోతున్న అటవీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అటవీ అధికారులు జర్నలిస్టుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని మార్చుకోకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చెపడాతామని హెచ్చరించారు.






# మంచిర్యాల జిల్లాలో హెచ్ఎంపీవీ లేదు

- ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు..
- సోషల్ మీడియాలోని వదంతులను నమ్మొద్దు
- మాస్క్ ధరించి వ్యాధుల నుండి రక్షణ పొందాలి
- మంచిర్యాల డీఎంఅండ్‌హెచ్ఓ హరీష్ రాజ్

**మంచిర్యాల, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో హెచ్ఎంపీవీ ప్రమాదం లేదని డీఎంహెచ్ఓ డాక్టర్ హరీష్ రాజు వెల్లడించారు. కానీ ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని ఆయన కోరారు. మాస్క్ ధరించి బ్యాక్టీరియాల ద్వారా వ్యాప్తి చెందే అనేక రకములైన వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ తెలిపారు. హెచ్.ఎం.పి.వి. వైరస్ వ్యాప్తి నియంత్రణపై ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న హెచ్.ఎం.పి.వి. వైరస్కు సంబంధించి జిల్లాలో ఎలాంటి కేసులు నమోదు కాలేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని తెలిపారు. హెచ్.ఎం.పి.వి. వైరస్ సోకినట్లయితే సాధారణంగా దగ్గు, జ్వరము, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయని, వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్న వారిలో బ్రాంకైటిస్ నిమోనియా వంటి సమస్యలకు దారి తీయవచ్చని తెలిపారు. సాధారణంగా వైరస్ సోకిన 3 నుండి 6 రోజులలో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని, పిల్లలు, వృద్ధులు రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి వ్యాపిస్తుందని తెలిపారు. వైరసు నివారించేందుకు శుభ్రత పాటించాలని, తరుచూ సబ్బుతో కనీసం 20 సెకండ్ల పాటు చేతులను శుభ్రపర్చుకోవాలని, దగ్గు, తుమ్ముల సమయంలో నోటికి రుమాలు, టవల్, టిష్యూ పేపర్‌ను తప్పకుండా అడ్డుపెట్టుకోవాలని, రద్దీగా ఉండే ప్రదేశాలలో భౌతిక దూరం పాటించాలని, ఇంట్లో వెంటిలేషన్ అధికంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉన్నట్లయితే ఇంట్లో ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సరైన మోతాదులో తాగునీరు, పౌష్టికాహారం తీసుకోవాలని, రాత్రి సమయంలో తగినంత నిద్ర పోవాలని, కళ్ళు, ముక్కు, నోటిని తాకకుండా ఉండాలని తెలిపారు. వైరస్లపై విపత్కర పరిస్థితులలో పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేసేందుకు మాక్ డ్రిల్ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలోని 17 ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, మాతా శిశు సంరక్షణ, జిల్లా ఆసుపత్రి, సింగరేణి ఆసుపత్రులలో ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1 వేయి 43 పడకలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఐ.సి.యు., వెంటిలేటర్ పడకలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ఆసుపత్రిలో తగిన సౌకర్యాలు కల్పించడం జరిగిందని, అత్యవసర పరిస్థితులలో 108 అంబులెన్స్ 18 వాహనాలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులకు సూచనలు జారీ చేయడం జరిగిందని, జిల్లాలో కళాజాత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితులలో సమీపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు పొందాలని, ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవలసిన అవసరం లేదని, ప్రజల ఆరోగ్య రక్షణకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఎపిడమాలజిస్ట్ సుమన్ పాల్గొన్నారు.

## టైగర్ జోన్ పేరిట ఆంక్షలు విధించడం సరికాదు

### ఇసుక ట్రాక్టర్లకు జరిమానా విధుస్తున్నారు
### టైగర్ జోన్‌లో ఆంక్షలు సడలించాలి



**పొన్నల్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

టైగర్ జోన్ పేరిట ఆంక్షలు విధించడం సరికాదని బీసీ జాగృతి సేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహ అవసరాలను నిత్యం ఇసుకను తీసుకువస్తుండగా అటవీ శాఖ అధికారులు ట్రాక్టర్లను పట్టుకొని జరిమానాలు విధించి వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారు దొరకకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తూ ఎన్నో డబ్బులు గడిస్తున్నారని వారిని పట్టుకోకుండా గృహ అవసరాల నిమిత్తం ఇసుక తీసుకవెళుతున్న ట్రాక్టర్లను పట్టుకొని జరిమానాలు విధించడం సరికాదని అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేసి గృహ నిర్మాణ అవసరాల నిమిత్తం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తహసిల్దార్ చొరవ చూపాలని కోరారు. అంతేకాకుండా గృహ అవసరాల నిమిత్తం ఇసుక తీసుకు వెళ్తున్న ట్రాక్టర్లపై జరిమానాలు విధించిన అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే బీసీ జాగృతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలి

### అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ పీఎం కుసుమ్ యోజన పథకం వల్ల ఎంతో లబ్ధి చేకూరుతోందనీ, పొలాల్లోనే సోలార్ పంపులు ఏర్పాటు చేసి మంచి లాభాలను పొందెందుకు, కుసమ్ పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి ఆయా మండలాల్లో సబ్ స్టేషన్ పరిధిలో నాలుగు కిలో మీటర్ల దూరంలో స్థల సేకరణ చేయాలని జిల్లాలో మొత్తం 150 ఎకరాల స్థలం లక్ష్యంగా ఉందని అందుకు జాయింట్ గా క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ, ఎండోమెంట్, లీజు భూములను సర్వే చేసి స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఒక్కొక్క తహసిల్దార్ ను మండలాలలో ఉన్న సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థల సేకరణ వేగవంతం చేసి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. అనంతరం ధరణీకి సంబంధించి టెక్నికల్, యూజిబిలిటీ లెంజ్స్, తదితర అంశాలపై సమీక్షించారు. ప్రస్తుత విద్యుత్ ఉప కేంద్రాలకు సమీపంలోని ప్రభుత్వ భూములు, వినియోగానికి వీలుకాని భూములను గుర్తించి నివేదికలను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర సంబంధ అధికారులందరూ సంయుక్త సర్వే నిర్వహించి సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన భూముల్ని గుర్తించాలన్నారు. సౌరశక్తి వినియోగాన్ని పెంచేందుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలని అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి సమీక్ష నిర్వహించి చానాఖ, కోరాటా ప్రాజెక్టు 600 ఎకరాల బేసిస్ ల్యాండ్ ఎక్విప్ పెమెంట్ పై సమీక్షించారు.

### సీబీఎన్టీ టెస్ట్ మిషన్ భైంసా
# ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేయండి

### నిర్మల్ జిల్లా వైద్యాధికారులను కోరిన ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ముథోల్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

టీబీ వ్యాధిగ్రస్తుల వైద్య సేవల టెస్టులకు నిర్మల్ జిల్లా ఆస్పత్రిలో అదనంగా ఉన్నటువంటి సీబీఎన్టీ మిషన్ భైంసా ఏరియా ఆసుపత్రిలో పొందుపరచాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ నిర్మల్ జిల్లా వైద్యాధికారులను కోరారు. భైంసా పట్టణ ఏరియా ఆసుపత్రిలో టీబీ పేషెంట్లు ఇక్కట్లను దృష్టిలో ఉంచుకొని గురువారం జిల్లా వైద్యాధికారులతో చరవాణిలో మాట్లాడుతూ... ఇక్కడి టీబీ పేషెంట్ల పరిస్థితులను తెలియజేశారు. తొందర్లోనే ఇక్కడ టెస్టులకు సంబంధించి మేషన్ను ఏర్పాటు చేసి సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించారు.



### విదేశీ ఉద్యోగవకాశాల కోసం
# దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా ఉపాధి అధికారి రవికృష్ణ

**మంచిర్యాల, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్కామ్), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, ఫ్యాక్టరీల శాఖకు చెందిన ప్రభుత్వ ఆమోదిత నియామక సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యం కలిగిన బస్ డ్రైవర్లకు జర్మనీలో పని చేసే అవకాశం కల్పించడం జరిగిందని, అర్హత గల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎ.రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి పూర్తి చేసి కనీసం 2 సంవత్సరాల ప్రాచీనత కలిగిన హెవీ మోటార్ వెహికల్ లైసెన్స్ కలిగి ఉండాలని, 24-40 సంవత్సరాల వయస్సు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు జర్మన్ భాషలో ఎ2 స్థాయి నైపుణ్యాన్ని సాధించాలని, నైపుణ్యాన్ని పొందేందుకు టామ్కామ్ సంపూర్ణ జర్మన్ భాషా శిక్షణ అందిస్తుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు ఆకర్షణీయమైన జీతం పొందడమే కాకుండా జర్మనీలో భద్రత, ప్రొఫెషనల్ వాతావరణంలో పని చేసే అవకాశాన్ని పొందుతారని తెలిపారు. దరఖాస్తు విధానాన్ని తెలుసుకోవడానికి, ఇతర వివరాలకు ఆన్లైన్లో www.tomcom. telangana.gov.in వెబ్‌సైట్‌లో సందర్శించాలని, 944005 2592, 8125251408, 9440049013, 9440049645 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అంబేద్కర్ భవనాన్ని వినియోగించే అవకాశం కల్పించండి

**ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

అన్ని విధాలుగా ఆర్థికంగా అందరికంటే వెనుక బడి ఉన్న తమకు అంబేద్కర్ భవనంలో అప్పుడప్పుడు కూర్చోవడానికి అవకాశం ఇవ్వాలని కొలం సేవ సంఘం వ్యవస్థాపక అధ్య క్షుడు కొడప సోనే రావు అన్నారు. ఈ మేరకు గురువారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ గ్రామాల్లో నివసిస్తున్న కొలం ప్రజలు జిల్లా కేంద్రానికి ఏదైనా పని నిమిత్తం వస్తే ఉండ టానికి సౌకర్యం లేదన్నారు. కనీసం సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి అనువైన ప్రదేశం లేదని తెలిపారు. అందుకు తమకు అంబేద్కర్ భవనంలో సమావేశం ఏర్పాటు చేసుకు నేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఇందులో జిల్లా వ్యాప్త కొలం సంఘం ప్రజలు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.





## ఆరు గ్యారెంటీలను విస్మరించిన ప్రభుత్వం

### మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు ఆరు గ్యారెంటీలు అందిస్తామని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి ప్రజలను తప్పు దోవ పట్టించేందుకే కేటీఆర్ అరెస్టు అంటూ కొత్త నాటకాన్ని తెరలేపుతున్నారని మాజీ మంత్రి జోగురామన్న ధ్వజమెత్తారు. గురువారం ఆదిలాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పార్టీ మండల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తానుచాటాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన వారికి స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా సూచించారు.

## కాగజ్‌నగర్‌లో వీధిదీపాల ఏర్పాటు



**కాగజ్‌నగర్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పై ఉన్న వీధి దీపాలు గత కొన్ని నెలలుగా చెడిపోయాయి. మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించగా స్పందించిన అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. గురువారం మున్సిపల్ ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్ దగ్గరుండి ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ అంజయ్య మాట్లాడుతూ.. ప్రయాణికులు ఇబ్బందులు పడకూడదని విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

**ఆసిఫాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఎస్పీ డివి.శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు. ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో అసిఫాబాద్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాలికలలో షీటీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం ఇంచార్జి సునీత మాట్లాడుతూ, మహిళలపై హింస, ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలన్నారు. సుభాష్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.




# మా గ్రామాన్ని వీడదీయవద్దు



**కౌటాల, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

మా గ్రామాన్ని వీడదీయవద్దు, ఒకటిగానే ఉంచాలని గురువారం కౌటాల గ్రామపంచాయతీలోని సదా శివపేట, శివలింగాపూర్ గ్రామస్థులు గురువారం మండలకేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. తమకు ఎలాంటి సమాచారం లేకుండా గ్రామసభ పెట్టకుండా కౌటాల గ్రామాన్ని ఎలా విడదీస్తారని పేర్కొ న్నారు. 618జనాభాతో సదాశివపేట, శివలింగాపూర్‌ను కలిసి నూతన గ్రామ పంచాయతీని ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపించారన్నారు. ఈ విషయంపై ఎవరికీ సమాచారం లేదన్నారు. తమగ్రామాన్ని విడదీయవద్దని జిల్లాకలెక్టర్‌తోపాటు ఉన్నతాధికారులను సంప్రదించామని పేర్కొన్నారు. ఈ విషయంపై కోర్టుకు కూడా వెళ్లనున్నట్లు వారు తెలిపారు. కౌటాల గ్రామపంచాయతీని మేజం గ్రామ పంచాయతీగా చేయాలే తప్ప విడదీసి అభివృద్ధిని అడ్డుకోకూడదన్నారు. అధికారుల తప్పిదంవల్ల తమకు అన్యాయం జరుగుతోందని ఈ విష యంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తమకు న్యాయం చేయాల న్నారు. రాస్తారోకోలో డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ మాంతయ్య, నాయకులు రాజేందర్‌గౌడ్, నక్కశంకర్, భీమయ్య, విజయ్, మల్లయ్య, మదుకర్, తిరుపతి, రవి, రాజన్న, సత్తయ్య తదితరులు ఉన్నారు.

## గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**తిర్యాణి, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అసిఫాబాద్ ఏఎస్పీ ఎస్ చిత్తరంజన్ గురువారం తిర్యాణి మండలంలోని గోవేనా గ్రామంలో ఆదివాసులకు ఉచితంగా 200 దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ గంజాయి యువత యొక్క భవిష్యతును నాశనం చేస్తుందని, మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలను సేవించడం ద్వారా సమాజంలోని చెడును ప్రారంభించినట్లు అవుతుంది అని, దానిని అరికట్టడానికి తల్లిదండ్రులు, పెద్దలు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా పిల్లల ప్రవర్తనపై దృష్టిసారించాలన్నారు. గత వారం రోజులుగా జిల్లాలో చలి తీవ్రత పెరగడంతో దాదాపు 200 బ్లాంకెట్లను ఆది వాసి ప్రజలకు పంపిణీ చేశారు. శీతాకాలం లో ఈ బ్లాంకెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయని పాల్గొన్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన సిఐ స్వామి, తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్, ఇతర పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి





### స్పోర్ట్స్ మీట్ -2025 ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**ఆసిఫాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

క్రీడలు మానసికోల్లా సాన్ని కలిగిస్తాయని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా పోలీస్ ఆన్యువల్ గేమ్స్అండ్‌స్పోర్ట్స్ మీట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉంటారన్నారు. అలాంటివారు క్రీడల్లో పాలొగనడం వారిలో నూతనో త్సాహాన్ని నింపుతుందనే ఉద్దేశ్యంతో జిల్లాలో స్పోర్ట్స్‌మీట్ ఏర్పాటు చేశామన్నారు. సిబ్బందితో కలిసి వాలిబాల్ ఆడి అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందనే ఉద్దేశ్యంతో జిల్లాలో స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ మీట్ లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహకంగా పాల్గొనాలన్నారు. జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల చివరలో కరీంనగర్ లో జరిగే స్టేట్ లెవెల్ స్పోర్ట్ మీట్ కు పంపించడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది 24గంటలు విధులు నిర్వహించే సిబ్బందికి ఇలాంటి క్రీడల వలన ఉద్యోగుల్లో స్నేహ సంబంధాలు ఏర్పడటంతో పాటుగా ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయని, క్రీడలలో ఓడిన గెలిచిన పండుగ వాతావరణం మాత్రమే ఉంటుందన్నారు. ఈ మీట్‌లో పోలీసుఅధికారులు, సిబ్బంది ఉత్సాహకంగా పాల్గొనాలన్నారు. ఆటల్లో గెలుపుఓటములు సహజమని గెలుపోట ములు కంటే టీమ్‌స్పిరిట్ గొప్పదన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ పెద్దయ్య, అంజన్న, ఎస్‌బీ సీఐ రాణా ప్రతాప్, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారికి సన్మానం

**ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ తీసుకొని జోనల్ ఫస్ట్ ర్యాంకు ద్వారా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా నిలవేణి ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా గురువారం స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆమెను శాలువతో సన్మానించారు. అనంతరం నిలవేణి మాట్లాడుతూ.. సిలబస్, నమూనా పరీక్షలు, రీజనింగ్ ఎక్కువగా చదవడం వల్లనే ఉద్యోగం వస్తుందని తెలియజేశారు. తన సక్సెస్ ను తోటి అభ్యర్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ సిబ్బంది ఎర్రమ్మ, నరేశ్, అరుణ, శ్రీవాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



## గంజాయి సాగు చేస్తూ.. విక్రయిస్తున్న వ్యక్తికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష

### 1,00,000 రూపాయల జరిమానా..

**ఆసిఫాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**

గంజాయి సాగు చేస్తున్న కేసులో నిందితుడికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు ఒక లక్ష రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ కోర్ట్ అసిఫాబాద్ ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ తీర్పు ఇచ్చారు. జైనూర్ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం జైనూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ తిరుపతి సిబ్బందితో అక్టోబర్ 14,2021 న గౌరీ గ్రామానికి చెందిన సీడం భరత్ తన వ్యవసాయ క్షేత్రంలో గంజాయిని సాగు చేస్తున్నాడు అన్న సమాచారం మేరకు వెళ్లి తనిఖీ చేయగా గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి. అతన్ని విచారించగా గంజాయిని సాగు చేస్తు, విక్రయాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకోవడం జరిగింది. జేనూర్ సీఐ హనూక్ వారిపై ఎన్డీపీస్ చట్టం ప్రకారం కేసు బుక్ చేసి కోర్టులో హాజరుపరచగా పి పి జగన్మోహన్రావు సాక్షులను కోర్టులో హాజరుపరచగా జడ్జి ఎంవి రమేష్ విచారణ జరిపి నేరం చేసినట్టు రుజువు కావడంతో నిందితుడికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు 1,00,000 రూపాయలు జరిమాన విధిస్తూ జిల్లా జడ్జ్ తీర్పు ఇవ్వడం జరిగింది. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత అసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ , జైనూర్ సిఐ రమేష్, ఎస్పై సాగర్, కోర్టు అసిఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ ఉన్నారు.

# ప్రాచీన కళలను కాపాడుకోవాలి







## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

**ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
జానపద కోలాట ఆటల వల్ల శారీరక, మానసిక ధ్రుఢత్వంతో పాటు గ్రామాల మధ్య స్నేహబంధాలు బలపడతాయని ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని మంథనం ఒక సంకల్పం కళా సంస్కృతిక వేదిక అద్వర్యంలో జడ కొప్పుకోలాట ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం రాత్రి జరిగిన కోలాట ఉత్సవానికి జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ముఖ్యాతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి కోలాటం ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లడుతూ.... అధునిక కాలంలో డిజె సౌండ్ సిస్టం ద్వార యువత పెడదారి పడుతున్నారని అన్నారు. సంప్రదాయ లోక్ నృత్యాలు ముందు తరాలకు అందించేలా అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంథనం ఒక సంకల్పం వేదిక వారు ప్రాచీన కళలకు సంభందించి శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. చిన్నారులు ప్రదర్శించిన కోలాటం ఆటను జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తిలకించారు. వాయిద్యాల మధ్య పాట పాడుతూ కోల కొడుతు లయబద్దంగా నృత్యం చేస్తు కోలాటం ఆట ఆడారు. అనంతం ఎస్పి గౌస్ ఆలం ను మంథనం ఒక సంకల్పం కళా వేదిక నిర్వహకులు అల్లూరి సంజీవరెడ్డి, నిశీకాంత్ దేశ్పాండేలు శాలువతో సత్కరించారు. కోలాటం ఆట యొక్క ప్రాముఖ్యతను వివరించారు. జడ కొప్పు కోలాటం ఆటలో మరో గ్రామం కోలాట జట్లను అహ్వానించి ఆడించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ కార్యక్రమంలో జైనాద్ మండలం దీపాయిగూడ గ్రామం కోలాట బృందం పాల్గొని కోలాటం ఆట ప్రదర్శించారు. మంథనం కళా వేదికలో ఇటీవల చిన్నారులు గీసిన చిత్రాలను ఎస్పీ తిలకించారు. కోలాట ఉత్సవాలు ఈనెల 11 వ తేదీ వరకు సాగుతాయని కళా వేదిక నిర్వహకులు నిశీకాంత్ తెలిపారు.



## దుకాణల్లో అటవీ అధికారుల తనఖీలు

**ఇంద్రవెల్లి, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లి మార్కెట్‌లో పతంగులు అమ్మె దుకాణలాల్లో అటవీ శాఖ అధికారులు తనఖీలు నిర్వహించారు. చైనా మాంజా నిషేధం గురించి ఆ మాంజ వల్ల పక్షులు చనిపోవడం, మనుషలు గాయపడడం జరుగుతుందని, చైనా మాంజ దారం వాడకూడదు అమ్మకూడదని యజమానులకు, కొనుగోలు దారులకు అవగాహనా కలిపించారు.అలా వాడితే అమ్మితే రూ.1 లక్ష జరిమాన 5 సంత్సరాల జైలు శిక్ష ఉంటుందని వివరించారు. ఈ తనకిలో టాస్క్ ఫోర్స్ ఆదిలాబాద్ ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, డ్యూపీటీఆర్ ఓ కవిత, డ్యూపీటీఆర్ రాజేందర్, చంద్రారెడ్డి సజన్లాల్ శ్యాంసుందర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రెసా క్యాలెండర్ ఆవిష్కరణ..



**ఆసిఫాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా)-2025 క్యాలెండర్ ను గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మధుకర్, అన్ని మండలాల తహసిల్దార్లు, ఉపతహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చైనా మాంజ విక్రయిస్తే చర్యలు



**సిర్పూర్ (టి), జనవరి 9 (ప్రభాత సమాచారం)**
సంక్రాంతికి గాలిపటాలు ఎగురవేయడానికి కాటన్ దారాలనునే వాడాలని సిర్పూర్ (టీ) ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ హుస్సేన్ తెలియజేసారు. మండలం లో చైనా మాంజా అమ్మినా, నిల్వ చేసినా ఐదేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమాన, మనుషులు, పక్షులు జంతువులకు మాంజా వల్ల హాని కలిగితే 3-5 సం.ల జైలు శిక్ష, పదివేలు జరిమానా విధించడం జరుగుతుందని వ్యాపారం సముదాయాల ఆకస్మిక తనిఖీ చేసి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు సుబాన్ గౌరి పాల్గొన్నారు.
కలమడుగు విద్యార్థికి రాష్ట్ర స్థాయి ఫస్ట్ ర్యాంక్..

## టవర్ ఎక్కి యువకుడి హల్ చల్

**ఉట్నూర్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ మండలం బీర్సాయిపేట్ కి చెందిన భార్య భర్తలు గొడవపడి క్షణికవేశంతో భర్త టవర్ ఎక్కి హల్ చల్ చేశాడు. ఉట్నూర్ ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం బీర్సాయిపేట్‌కి చెందిన మంగం తిరుపతి భార్య జ్యోతి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. బుధవారం రాత్రి తిరుపతి మద్యం సేవించడంతో ఇంట్లో భార్య, భర్తకు గొడవ జరిగింది. గురువారం బిర్సాయిపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపాన ఉన్న టవర్ ఎక్కి రెండు గంటలపాటు కిందికి దిగకుండా హల్ చల్ చేశాడు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు నచ్చ చెప్పి కిందికి దింపి ఉట్నూర్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. పోలీస్ స్టేషన్లో భార్య భర్తలకు కౌన్సెలింగ్ ఇచ్చి మద్యం తాగొద్దని, కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఇక ముందు ఇలాంటి ఘటన చేసుకుంటే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## రహదారి నిబంధనలను పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం




### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మోహన్

**కాగజ్‌నగర్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
జాతీయ రహదారి భద్రత మహోత్సవాల సందర్భంగా రవాణా శాఖ అధికారులు రహదారి నిబంధనను పాటిద్దాం, ప్రమాదాలను నివారిద్దామంటూ శుక్రవారం డ్రైవర్లకు, ప్రజలకు కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ దగ్గర గల ఆటో స్టాండ్ వద్ద రవాణా శాఖ అధికారులు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి. మోహన్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సి. హెచ్. రాజమల్లు లు అవగాహన కల్పించారు. మోటారు వాహనాల సంఖ్య రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు అధికమవుతున్నాయని రోడ్డు ప్రమాదాల వల్ల వేల సంఖ్యలో మరణాలు సంభవిస్తుండడంతో గాయాల పాలవుతున్న వారి సంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది. ఈ సందర్భంలోనే రవాణా శాఖ అధికారులు జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడి ప్రమాద రహిత తెలంగాణ కోసం ప్రజలందరూ కలిసి కృషి చేయాలని,నిబంధనలను సక్రమంగా పాటించాలని, పురస్కార్ అభియాన్ పేరిట వాహన యజమానులు,డ్రైవర్లు, విద్యార్థులు, ఉద్యోగస్తులకు అవగాహన కల్పించడంతోపాటు కళాజాత బృందాలతో చౌరస్తాల వద్ద ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మోహన్ మాట్లాడుతూ ఈ మధ్యలో జరిగే ప్రమాదాలు చాలావరకు నిర్లక్ష్యం కారణంగానే జరుగుతున్నాయని ఈ ప్రమాదాల వల్ల ప్రాణనష్టం ధన నష్టం జరిగి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడి జీవనాధారాలను కోల్పోతున్నాయని అన్నారు. క్యాన్సర్ ఎయిడ్స్ తదితర ప్రాణాంతకరమైన వ్యాధుల కంటే ఎక్కువగా చాలామంది రోడ్డు ప్రమాదంలోనే మరణిస్తున్నారని లెక్కలు చెబుతున్నాయన్నారు.ప్రమాదాలు మానవ తప్పిదాలు, అవగాహన రాహిత్యం, చిన్న పొరపాట్ల వల్లనే జరుగుతున్నాయని రహదారులను వినియోగించుకునే వారు జాగ్రత్త వహిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చున్నారు. వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించడంతో పాటు అతివేగం,మద్యం చేయించి వాహనాలు నడపడం,హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ప్రయాణించడం,ట్రాఫిక్ నియమాలు పాటించకుండా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,సీట్ బెల్ట్ ధరించకపోవడం, కదులుతున్న వాహనాలను ఎక్కడం, దిగడం,పరిమితికి మించి వాహనాలలో ప్రయాణించడం,వాహనం మలుపు తిరుగుతున్నప్పుడు సరైన సంకేతాలు ఇవ్వకపోవడం,సరైన కండిషన్ లో లేని వాహనాలు నడపడం వల్లనే ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే గాయపడ్డ వారిని అంబులెన్స్ ద్వారా సమీప ఆసుపత్రిలో తరలించాలని, అలాగే ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునేందుకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ను అందించడంతోపాటు ఖర్చుల కింద గరిష్టంగా 1,50,000 ఆర్థిక సహాయాన్ని అందజేసేందుకు,హిట్ రన్‌లో మరణించిన వ్యక్తి కుటుంబానికి 2 లక్షలు అందజేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు.

## ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు

**మంచిర్యాల, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలను కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించి కళాశాలలోని వివిధ విభాగాలు, కళాశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు పూర్తి స్థాయి లో సౌకర్యాలు కల్పించడం జరిగిందని, పరిశోధనకు అవసరమైన సామాగ్రి, పరికరాలు అందుబాటులో ఉంచడం జరిగిందని, నిష్ణాతులైన ప్రొఫెసర్లచే విద్యాబోధన జరుగుతుందన్నారు. కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు పాల్గొన్నారు.



## భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వివిధ అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టే భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి నీటిపారుదల, రోడ్లు-భవనాలు, సింగరేణి, రైల్వే, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లాలోని వివిధ ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, వంతెనలు, రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, సింగరేణి, రైల్వే లైన్లో విస్తరణలో అవసరమైన భూముల సేకరణ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులైన కుమ్రంభీమ్ ప్రాజెక్టు, జగన్నాథపూర్ ప్రాజెక్టు, పి. పి. రావు ప్రాజెక్టు, చెరువుల నిర్మాణం, కాలువల నిర్మాణం, రైల్వే లైన్ల ఏర్పాటులో సింగరేణి ఉపరితల గనుల ఏర్పాటుకు అవసరమయ్యే భూముల కొరకు భూ సేకరణ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అవసరమైన ప్రతిపాదనలు రైతుల అంగీకారం తీసుకొని అవార్డులను రూపొందించాలని, అవార్డులు ఆమోదం పొందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం త్వరగా చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, భూ సేకరణ పై కోర్టులలో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారమయ్యే విధంగా కోర్టులకు నివేదికలు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో భూ సేకరణ ప్రక్రి యను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు గుణవంత్ రావు, ప్రభాకర్, సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియా జి. ఎం. శ్రీనివాస్, రెవెన్యూ, రోడ్లు-భవనాలు, అధికారులు పాల్గొన్నారు.





# జనవరి 20 నుండి మండలాల్లో సీఎం ప్రజావాణి

**పైలెట్ ప్రాజెక్టుగా ఆదిలాబాద్ జిల్లా ఎంపిక - ప్రతీ అంశంపై అవగాహన పెంచుకోవాలి - కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
సీఎం ప్రజావాణి జిల్లా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో సంబంధిత అధికారులకు శిక్షణా, అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్జీలు స్వీకరణ పై తహసీల్దార్లు, గ్రీవెన్స్ రెడ్రసల్ అధికారులు, కిసాన్ మిత్ర అధికారులు, ప్రత్యేకాధికారుల శిక్షణా, అవగాహన కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి పాల్గొని కార్యక్రమం నిర్వహణపై దిశ నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి ప్రజావాణి పైలట్ ప్రాజెక్టు అదిలాబాద్‌లో జనవరిలో ప్రారంభం కానున్న నేపథ్యంలో కీలక అంశాల పై, పబ్లిక్ హియరింగ్, ఫిర్యాదుల పరిష్కారం కొరకు గ్రీవెన్స్ రిడ్రెసెల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. రైతు భీమా, పీఎం కిసాన్, పంట రుణమాఫీ, కమ్యూనిటీ సమస్యలు విద్యుత్, తాగునీటి సమస్యలు, రెవెన్యు, పెండింగ్ ధరణీ దరఖాస్తులు, సర్టిఫికెట్స్, సర్వేకు సంబంధించిన సమస్యలు, కల్యాణలక్ష్మి షాది ముభరక్, అటవీ హక్కుల, భూమి వారసత్వం, పంటరుణం, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, హౌసింగ్, ప్రజాపాలన డేటా బేస్ లో పేరు లేకపోవడం, రైతు భరోసా, రేషన్ కార్డులు, పెన్షన్ అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, 18 మండలాల్లో ఎంపిడిఓ కార్యాలయంలో ఒక్కొక్క ఫెసిలిటేశన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీ కేంద్రంలో ఇద్దరు డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియమించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రామాణిక ఆపరేటింగ్ విధాన సమయానుకూలంగా పైలట్ అమలు చేయడం జరుగుతుందని, 30 రోజుల్లో దరఖాస్తుదారుని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ విషయం పై అవగాహన కల్పించి, పండుగ తరువాత జనవరి 20 నుండి మండలాల్లో నిర్వహించే సీఎం ప్రజావాణి ని అధికారులు ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మత్, ట్రైనీ కలెక్టర్ అభి గ్యాన్, వినోద్ కుమార్, ప్రజా సంఘాల నుండి శంకర్, కొండల్, విట్టల్ రావ్, అమరేందర్ సఫర్ టీమ్, రక్షిత, కరీనా, కిసాన్ మిత్ర టీమ్, శ్రీ హర్ష, రమాకాంత్, రాకేష్, వినాయక్ అండ్ టీమ్, తదితరులు ఉన్నారు. అంతకు ముందు కలెక్టరేట్‌లో అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి సందర్భంగా టిటీడీసీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. లూయి బ్రెయిలీ తనకు అంధత్వం వచ్చిందని బాధ పడకుండా అంధులు చదువుకోడానికి వీలుగా ప్రత్యేక లిపిని కనుగొన్నారని కొనియాడారు. బ్రెయిలీ లిపి ఆధారంగా ఎంతోమంది అంధులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. సివిల్ సర్వీసుల్లో ర్యాంకులు సాధించి కలెక్టర్లు అవుతున్నారన్నారు. జిల్లాలో అంధుల కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# గెస్ట్ టీచర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**బెజ్జూర్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ టీచర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రత్యేక అధికారిని నాగసుధ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజికల్ సైన్స్ ,హిందీ ,తెలుగు నర్సింగ్ పోస్టులకి గెస్ట్ ఫ్యాకల్టీగా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు. ఫిజికల్ సైన్స్ పోస్ట్ కి దరఖాస్తు చేసుకునేవారు డిగ్రీ తో పాటు బీఈడీ టెట్ అర్హత కలిగి ఉండాలని, హిందీ పోస్ట్ కొరకు ఎం ఏ హెచ్ పి టి టెట్ అర్హత కలిగి ఉండాలని, తెలుగు పోస్ట్ కి ఎమ్ ఏ తెలుగు బీడీ అర్హత కలిగి ఉండాలని, నర్సింగ్ పోస్ట్ కి బి ఎస్ సి నర్సింగ్ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. పైన తెలిపిన పోస్టులకు అర్హత కలిగి ఆసక్తి ఉన్నవారు ఈ నెల 11వ తేదీ సాయంత్రం నాలుగు గంటలలోపు స్థానిక కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# మా భూములు మాకు ఇప్పించండి

**భీమారం, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని 138 సర్వే నెంబరులోని భూములను తమకు ఇప్పించాలని బాధితులు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ దొరలకు పాలేరుగా ఉండడంతో అందించిన భూమిని రెండేళ్ళ క్రితం వరకు సాగు చేసుకుని జీవిస్తుండగా బీఆర్ఎస్ ప్రభుత్వం అభి వృద్ధి పేరిట తమ భూములను బలవంతంగా లాక్కుందన్నారు. ఈ విషయంలో పాలేరుల సంఘం రైతులు నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. తమకు ఫైనల్ ప్రొసీడింగ్ పత్రాలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భూములను తిరిగి ఇస్తామని చెప్పి ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. రాజం,మల్లయ్య, చంద్రయ్య, లచ్చయ్య, రాములు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

## బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**కాగజ్‌నగర్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**



బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం రాత్రి కాగజ్‌నగర్ మండలం ఈసుగాం క్యాంపులో ఆయన మాట్లాడారు. నజ్రూల్‌నగర్‌లో చెరువులున్నప్పటికీ కాల్వల పరిస్థితి బాగా లేదన్నారు. అడ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న కాల్వలను ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అడ ప్రాజెక్టు నీళ్లు వదిలితే క్యాంపువాసులకు పుష్కలమైన నీరు వస్తుందన్నారు. తద్వారా ఏడాదికి మూడు పూటలు పండించే అవకాశం ఉందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ సిర్పూరు తాలుకా కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం కాగజ్‌నగర్ మండలం ఈసుగాం బసంతినగర్‌లో ఏర్పాటుచేసిన వనభోజన కార్యక్ర మానికి గురువారం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజల్లో పాల్గొన్నారు. కాగజ్‌నగర్ అన్నపూర్ణ హోటల్ యాజమాని సుదగొని జగదీష్‌గౌడ్ గుండెపోటుతో ఇటీవల మృతి చెందగా ప్రవీణ్‌కుమార్ కుటుంబసభ్యులను పరామర్శించారు.

# నూతన ఏఎంసీ చైర్మన్‌కు ఘన సన్మానం



**పొన్కల్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
పొనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మి నారాయణ, వైస్ చైర్మన్ సయ్యద్ ఫసిఉల్లా, అంబేద్కర్ సంఘం సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్‌గా ఎన్నికైన రేగుంట ప్రదీప్,ఎల్లా లావణ్య లకావత్ తిరుపతి, సోనేరావులకు మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సిటీమల భరత్ కుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి మండల రైతులకు సేవ చేయాలనీ కోరడమైనది మండల రైతులకు తమ సేవలను అందించి, రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని వారిని కోరారు.కార్యక్రమంలో ,అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బోర్లాకుంట ప్రభుదాస్,అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్య, ముజాఫర్ అలీఖాన్, రాష్ట్ర నాయకులు గవ్వల శ్రీకాంత్, నాయకులు స్వామి, బెంజమెన్, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు ప్రశాంత్ పాల్గొన్నారు.

# ముగ్గురి మృతికి కారణమైన ఆటో డ్రైవర్ అరెస్ట్

**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 9 (ప్రభాత సమాచారం)**
అతిగా మద్యం సేవించి ఆటో నడిపి ముగ్గురి మృతికి కారణమైన నేరస్థుడు బజార్‌హత్నూర్ మండలం దేగామ గ్రామంనకు చెందిన ఆటో డ్రైవర్ పాలెపు రాకేష్ ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం 07/01/2025న ఆటోడ్రైవర్ పాలెపు రాకేష్ అతిగా మద్యం సేవించి తన ఆటోలో పరిమితికి మించి 11 మంది ప్రయాణికులను ఎక్కించుకొని ఆటోను అతి వేగంగా అజాగ్రత్తగా నడపడం వల్ల గ్రామ శివారులో ఆటో బోల్తా పడి ఆటోలో ప్రయాణిస్తున్న గిర్నూరు గ్రామానికి చెందిన అడెల్లిఅను అక్కడికక్కడే మృతి చెందింది. మరి కొంత మందికి గాయాలు కాగా వారిని ఆస్పత్రికి తరలించిన తర్వాత మరొక ఇద్దరు గిర్నూరు గ్రామానికి చెందిన మైలారపు అరుణ్, ఆశన్న రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించినారు. గాయపడిన మిగతా ప్రయాణికులు వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనలో బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్ లో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# ఉచిత కౌన్సిలింగ్ కోసం 14416 టోల్ ఫ్రీ నెంబర్

**ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరూ పొగాకు రహిత యువ సమాజాన్ని నిర్మించడాని కృషి చేయాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. పొగాకు రహిత విద్యాసంస్థల ఏర్పాటులో భాగంగా గురువారం పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువత పొగాకు ఉత్పత్తులకు ఎక్కువగా అలవాటు పడుతున్నారని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వాడకం వలన కలిగే అనర్థాలపై యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుండి దూరంగా ఉండాలంటే పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని మానేయాలని తెలిపారు. సిగరెట్లు తాగడం, గుట్కా, కైని, అంబర్ లాంటి పదార్థాలు వాడటం వలన నోటికాన్సర్‌తో పాటు అనేక ఇతర సమస్యలు వస్తాయని తెలిపారు. మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం వారిచే అమ్మించడం కొట్పా చట్టం ప్రకారం నేరమని



తెలిపారు. ఎవరైనా మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ పిల్లలు ఎవరైనా పొగాకు ఉత్పత్తులు వాడినట్లు తల్లిదండ్రులు గుర్తిస్తే తమ దగ్గరలోని మానసిక నిపుణుల వద్దకు తీసుకువెళ్లాలని సూచించారు. 14416 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఉచిత కౌన్సిలింగ్ సహాయం పొందవచ్చని తెలిపారు.

# సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలి



## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోలార్ ప్లాంట్ల స్థల సేకరణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మండలాల్లో అధికారులు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రస్తుత విద్యుత్ ఉప కేంద్రాలకు సమీపంలోని ప్రభుత్వ భూములు, వినియోగానికి వీలుకాని భూములను గుర్తించి నివేదికలను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర సంబంధ అధికారులందరూ సంయుక్త సర్వే నిర్వహించి సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన భూముల్ని గుర్తించాలన్నారు. ఒక్కో సోలార్ ప్లాంట్ ఏర్పాటునకు ఐదు ఎకరాలకుపైగా భూమి అవసరమని తెలిపారు. సౌరశక్తి వినియోగాన్ని పెంచేందుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలని అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చివరి అంకానికి చేరుకుందని తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన సర్వే వివరాలను మండలాల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన సర్వేను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించిన వారిని గుర్తించి వాటిని రద్దు చేయాలన్నారు. మరణించిన, వలస వెళ్లిన దరఖాస్తుదారులను గుర్తించి జాబితా నుంచి వారి పేర్లను తొలగించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎడి ల్యాండ్ సర్వేయర్ సుదర్శన్, గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఇన్‌చార్జీ
# డీఈవోగా వేణుగోపాల్ రెడ్డి

**ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
ఇన్‌చార్జ్ డీఈవోగా వేణుగోపాల్ రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ రాజర్షిషా ఉత్తర్వులు జారీ చేశారు. ఇదివరకు డీఈవోగా పని చేసిన ప్రణీతకు గుండెపోటు రావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఆమె కోలుకునే వరకు జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్గా ఉన్న వేణుగోపాల్రెడ్డికి ఎఫ్ఎసీ బాధ్యతలు అప్పగించారు.

# గల్ఫ్ ఏజెంట్ మోసం..?

**నిర్మల్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఓ ట్రావెల్స్ కార్యాలయం ఎదుట బాధితులు గురువారం ఆందోళన చేశారు. నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గల్ఫ్ వెళ్లడానికి జిల్లా కేంద్రంలోని ఓ ట్రావెల్స్ ఏజెంట్‌ను ఆశ్రయించాడు. ట్రావెల్స్ ప్రతినిధులు దుబాయ్లో సూపర్ మార్కెట్లో మంచి జీతంతో.. ఉద్యోగం ఉందని తెలిపారు. అందుకు రూ. 1.70 లక్షలు చెల్లించాని చెప్పారు. అందుకు అంగీకరించిన వ్యక్తి అడిగిన డబ్బులు చెల్లించాడు. దీంతో ట్రాన్స్‌పోర్టు ప్రతినిధులు అతడిని గల్ఫ్ పంపించారు. అయితే అక్కడకు వెళ్లిన తర్వాత సూపర్ మార్కెట్‌లో ఉద్యోగం కాకుండా వేరే పని చేయిస్తున్నారు. తనకు సూపర్ మార్కెట్‌లో ఉద్యోగం కాకుండా వేరే పని చేయిస్తున్నారని బాధితుడు విషయం తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ట్రావెల్స్ కార్యాలయం వద్దకు వచ్చి యజమానిని నిలదీశారు. ఈ క్రమంలో ఆ యజమాని బాధితులపై దాడి చేశాడు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో చేపట్టిన రోడ్డుభద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన జిల్లా రహదారుల భద్రతాకమిటీ సమావేశంలో అదనపు కలె క్టర్ దీపక్‌తివారి, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి పోలీసు, రెవెన్యూ, రవాణా, రోడ్డు భవనాలు, గ్రామీణాభివృద్ధి, గిరిజన ఇంజనీరింగ్, విద్యశాఖాధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమా దాలు నియంత్రించేందుకు అవసరమైన అన్నిచర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలు,మండలకేంద్రాల్లో, పట్టణాల్లో రోడ్డు భద్రతనియమాలపై విస్తృతప్రచారం చేపట్టాల న్నారు. విద్యార్థులకు రహదారి ప్రమాదాల నివారణపై వ్యాస రచన పోటీలు నిర్వహించి, పాటించాల్సిన నియ మాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో గతసంవత్సరం 239 ప్రమాదాలు జరిగా యన్నారు. జిల్లాలో 45ప్రాంతాలను ప్రమా దాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు వేగ నిరోధ కాలను, సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రహ దారుల మరమ్మతులు, వంతెనలు, కల్వర్టుల నిర్మాణాల పను లను త్వరగా పూర్తి చేయాలన్నారు. వాహనదారులు హెల్మెట్, సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. డ్రంకెన్‌డ్రైవ్ విస్తృతంగా చేపట్టాలని, కార్యక్రమంలో ఈఈ సురేష్, జిల్లా రవాణాశాఖాధికారి రాంచందర్, జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి సీతారాం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధరలకు చట్టం చేయాలి




**నిర్మల్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం పంటకు సంబంధించిన మద్దతు ధరలకు చట్టం చేయాలని అఖిల భారత ఐక్య రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నంది రామయ్య అన్నారు. ఆల్ ఇండియా డిమాండ్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకు ముందు రైతులతో ర్యాలీ నిర్వహించారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ మోదీ పాలనలో పెట్టుబడిదారులు, ధనవంతుల చేతుల్లోనే దేశ సంపద కేంద్రీకృతమై ఉంటే మరో పక్క 45 శాతం గ్రామీణ ప్రజలు, 56 శాతం గ్రామీణ మహిళలకు రోజుకు రెండు పూటలకు మించి ఆహారం అందని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, పూర్తిస్థాయిలో రైతుల రుణమాఫీ అమలు చేయాలని, చిన్న సన్నకారు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సీపీఐ(ఎంఎల్)మాస్లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కట్ల రాజన్న, పార్టీ జిల్లా నాయకులు రామలక్ష్మణ్, అఖిల భారత రైతు ఐక్య సంఘం జిల్లా నాయకులు అంకుశ్రావు, రాజ న్న, కుంచపు ఎల్లయ్య, శంకర్, వర్మ, కుర్మ రాజన్న, భీమ్ రావ్, మధు, సోనేరావ్, చందు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం : ఎంపీ గడ్డం వంశీ




**రామకృష్ణాపూర్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీటవేస్తోందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ అన్నారు. గురువారం సింగరేణి ఠాగూర్ స్టేడి యంలో అస్మిత ఖేలో ఇండియా అండర్ -13 ఉమెన్స్ ఫుట్‌బాల్ లీగ్ 2024-2025 టోర్నమెం ట్‌ను ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడాకారులను పోత్సహించేందుకు అవసర మయ్యే చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభు త్వంపై ఒత్తిడి తసుకువస్తానన్నారు. రామకృ ష్ణాపూర్‌లో క్రీడా పాఠశాలను తీసుకువచ్చేం దుకు కృషి చేస్తానన్నారు. ఖమ్మం, నిజామా బాద్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్, ఆదిలాబాద్, పీకేఆర్ 11 సాకర్‌క్లబ్, గజ్వేల్ ప్రాంతాలకు చెందిన బాలికల జట్లు పోటీల్లో పాల్గొనగా క్రీడాకా రులచే ఎంపీ గౌరవ వందనం స్వీకరించి పోటీ లను ప్రారంభించారు. 13వ తేదీ వరకు పోటీలు జరగనున్నాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు రూ. 50వేలు, రూ. 30వేలు, రూ. 20 వేల నగదుతో పాటు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. మందమర్రి జీఎం దేవేందర్, తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పాల్గున, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, తహసీల్దార్ సతీష్, సింగరేణి పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్‌చైర్మన్ సాగర్‌రెడ్డి, నాయకులు ఒడ్నా ల శ్రీనివాస్, పల్లే రాజు, రాజయ్య, అబ్దుల్ అజీ జ్, శ్రీనివాస్ గౌడ్, సమ్మయ్య, రామడుగు లక్ష్మణ్, అక్బర్ పాల్గొన్నారు.

# కలమడుగు విద్యార్థికి ఫస్ట్ ర్యాంక్

**పొన్కల్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
పదవ తరగతి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన బయోసైన్స్ టాలెంట్ పరీక్షలో జెడ్పిహెచ్ఎస్ కలమడుగు విద్యార్థి మంతెన అంజన్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి యాదయ్య పాఠశాల గైడ్ టీచర్ ముల్కళ్ళ తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని, విద్యార్థి అంజన్ ను అభినందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి చదివితే మంచి రిజల్ట్స్ వుంటాయని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మంచి రిజల్ట్స్ సాధించాలన్నారు. జన్నారం మండలంలోని పాఠశాలలు చాలా బాగా పనిచేస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, ఏఏపీసి చైర్మన్ పాఠశాల ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని అభినందించారు.




# కేస్లాపూర్‌కు చేరిన ప్రచార రథం

**ఇంద్రవెల్లి, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
నాగోబా జాతరపై ప్రచారం నిర్వహించేందుకు ఈ నెల 2న కేస్లాపూర్ నుంచి ప్రారంభించిన ప్రచారరథం తిరిగి గ్రామానికి చేరుకుంది. ఇంద్రవెల్లి, సిరికొండ, ఇచ్చోడ, ఉట్నూర్ మండలాల్లోని మెస్రం వంశీయులున్న గ్రామాలకు ప్రచారం రథం వెళ్లింది. దీని ద్వారా ప్రచారం నిర్వహించిన కటోడ మెస్రం కోసేరావ్, పర్ధాన్ మెస్రం దాదారావ్ గురువారం సాయంత్రం కేస్లాపూర్ గ్రామానికి చేరారు. శుక్రవారం ఉమ్మడి జిల్లా మెస్రం వంశీయులు కేస్లాపూర్లోని నాగోబా మురాడి వద్దకు చేరి పవిత్ర గంగాజలం కోసం పాదయాత్ర ప్రారంభిస్తారని నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్ తెలిపారు. మండలంలోని గోదావరి హస్తిన మడుగుకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

# క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)
ప్రజల సౌకర్యార్థం కోసం క్యూర్ కోడ్ ద్వారా ఫిర్యాదు దారుల ఫీడ్ బ్యాక్ సేకరణను ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్, తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయము తెలుసుకోవడానికి డిజిపి ఆఫీసు నుండి నూతనంగా తయారుచేసిన క్యూఆర్ కోడ్‌ను లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ యందు, సర్కిల్ కార్యాలయాలు, డీఎస్పీ ఆఫీసులు, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదు దారుల సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు , పోలీస్ సిబ్బంది పనితీరు పట్ల ప్రజలు ఏ విధంగా తమ అభిప్రాయం తెలియజేయాలనుకుంటు న్నరో అందుకోసం ఏర్పాటు చేయడం జరిగిందే ఈ క్యూర్ కోడ్ ఈ క్యూర్ కోడ్ వలన పోలీసుల పనితీరు గురించి ప్రజలు నుండి వారి అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యూర్ కోడ్ పోస్టర్లు ప్రతి పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాల్లో, డీఎస్పీ ఆఫీసులలో, రిసెప్షన్, పోలీస్ స్టేషన్ ముందు బాగాన ప్రజలకు విజబుల్ ఉండే విధంగా రూపొందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, కాగజ్‌నగర్ డిఎస్పి రామానుజం, ఆసిఫాబాద్ ఇన్స్పెక్టర్ రవీందర్, ఎస్‌బి సీఐ రాణా ప్రతాప్, ఎస్సైలు చంద్రశేఖర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# 'ముక్కోటి'కి ముస్తాబు



ఆసిఫాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)
జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ శ్రీకేశవనాథస్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశికి దేవాదాయ శాఖ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఆలయంలో ఉదయం 5 గంటలకు స్వామివారికి అభిషేకం, ఆలయ ముఖద్వారం ద్వారా ఉత్సవ విగ్రహంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణల అనంతరం ఉత్తర ద్వారం ద్వారా స్వామివారితో ఆలయ ప్రవేశం చేయనున్నట్లు అర్చకులు శర్మ తెలిపారు. స్వామి వారి ప్రవేశానంతరం భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనానికి అనుమతిస్తామని పేర్కొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు, అధికారులు తరలిరానున్నారు.

# ఉత్సవాలకు ఆహ్వానం



కెరమెరి, జనవరి 9 (ప్రభాత సమాచారం)
కెరమెరి మండలం ఇందాపూర్లో ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించే పోతురాజు, ధర్మరాజు ఉత్సవాలకు హాజరు కావాలని సిడాం వంశీయులు గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ శరత్తు ఆహ్వానించారు. హైదరాబాద్‌లో గురువారం ఆయనను కలిసి ఆహ్వానపత్రం అందించి, ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఆలయ ప్రాంగణంలో తాగునీటి, విద్యుత్ సౌకర్యం కల్పించి, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని విన్నవించారు. సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు భవనం మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు సిడాం ధర్ము, సిడాం బాపూరావు, సిడాం రాజు, కుమురం భీం ఉత్సవ కమిటీ చైర్మన్ పెందోర్ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

# విద్యుదాఘాతంతో వృద్ధుడి మృతి

ఇంద్రవెల్లి, జనవరి 9 (ప్రభాత సమాచారం)
మండలంలోని దుబ్బగూడలో విద్యుత్ షాక్‌తో వృద్ధుడు మృతి చెందాడు. ఎస్సై సునీల్ కథనం ప్రకారం.. గుడిహత్నూర్ మండలం దావెనూద గ్రామానికి చెందిన మడావి బాదిరావ్, మాద్దుబాయి దంపతులకు చెందిన ఐదుగురు కూతుళ్లు, ఏకైక కుమారుడు మడావి భీంరావ్ ఉన్నాడు. వ్యవసాయ పనులకు వెళ్తున్న తల్లిదండ్రులకు తోడుగా ఉంటున్నాడు. ఇంద్రవెల్లి మండలంలోని దుబ్బగూడలో ఉంటున్న తన అక్క యేర్మ సీతాబాయి ఇంటికి రెండు రోజుల క్రితం భీంరావ్ వెళ్లాడు. గురువారం అక్క ఇంట్లో ఉయ్యాల తాడును తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురయ్యాడు. తీవ్రగాయాలైన భీంరావును బంధువులు అంబులెన్స్‌లో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు రిమ్స్‌లో మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించారు. బాధితుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# జంగునుయ్యారి వద్ద ఆదివాసీల పూజలు



ఇంద్రవెల్లి, జనవరి 9 (ప్రభాత సమాచారం)
పుష్యమాసం పరస్కరించుకొని ఆదివాసీ గ్రామాల్లో జంగుబాయి, భీమాల్ దేవుడు, పెర్సపేన్ (పెద్ద దేవుడు) పూజలను ఆదివాసీలు నిర్వహిస్తున్నారు. అనంతరం పుణ్యక్షేత్రాలకు వెళ్లి దేవతలకు గంగస్నానాలు ఆచరించి తమ తమ గ్రామాలకు చేరుకుని పూజలు చేస్తున్నారు. మండలంలోని తు మ్మగూడ పంచాయతీ పరిధిలోని రాంజీగూడ, సిరికొండ మండలం కుంటగూడ, ఆదిలాబాద్ మండలంలోని కొత్తూర్ గ్రామానికి చెందిన ఆది వాసీలు గురువారం జంగునుయ్యారి దేవస్థానికి వెళ్లి సంప్రదాయ వాయిద్యాల మధ్య పూజలు చేశా రు. పుష్యమాసం ముగింపు వరకు ఈ పూజలు కొనసాగుతాయని ఆదివాసీలు తెలిపారు. పూజార్లు తొ దసం బందు, జుగాదివార్ తదితరులు ఉన్నారు.

# జాతీయ సదస్సులో నిర్మల్ జిల్లా వైద్యులు



నిర్మల్, జనవరి 9 (ప్రభాత సమాచారం)
రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి చిన్న పిల్లల వైద్య నిపుణుల సదస్సులో నిర్మల్ వైద్యులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో చిన్న పిల్లల వైద్య నిపుణులుగా సేవలందిస్తున్న డాక్టర్ అప్పాల చక్రధారి, డాక్టర్ సుధీర్ కుమార్ పాల్గొని చిన్నారుల్లో తలెత్తుతున్న ప్రాణాంతక వ్యాధులు, అనారోగ్య సమస్యలపై పరిశోధనాత్మక చర్చల్లో పాలుపంచుకున్నారు. హైటెక్స్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఈ జాతీయ సదస్సులో బృంద చర్చలు, ప్యానెల్ డిస్కషన్‌లో తమ అభిప్రాయాలను నివేదించారు. 'ప్రాణాంతక వ్యాధులు, ప్రకృతి ప్రమాదాలను ఎదుర్కొనుటలో సన్నద్ధత' అనే అంశంపై సుదీర్ఘ చర్చ జరగగా ఇందులో వీరు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. రాష్ట్రంలో కొన్ని రోజులుగా వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు, యాంటీ బయాటిక్స్ వినియోగం తదితర అంశాలపై చర్చ జరిగినట్లు వెల్లడించారు. ఇందులో ప్రధానవక్తలుగా ప్రొఫెసర్లు డాక్టర్ రాజేంద్రన్, డాక్టర్ మహేశ్ మోహితే పాల్గొన్నారు.

# 'ఎల్లంపల్లి' ప్రాజెక్టులో మొసళ్ల సంచారం



**ఇటీవల బ్యాక్ వాటర్లో మొసలి పిల్ల**

**చేపలవేట వెళ్లేందుకు జంకుతున్న మత్స్యకారులు**

మంచిర్యాల, జనవరి 9 (ప్రభాత సమాచారం)
ఎల్లంపల్లి ప్రాజెక్ట్ మొసళ్ల కలకలంతో మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్ట్ బ్యాక్వాటర్లో మొసళ్లు జాలర్ల కంట పడుతుండటంతో చేపలు పట్టేందుకు జంకుతున్నారు. నాలుగేళ్ల క్రితం ఓ మత్స్యకారుడి వలకు మొసలి చిక్కడంతో భయాందోళనకు గురై వదిలిపెట్టాడు. ఆ మొసలి ముళ్ల పొదల్లోకి వెళ్లిపోయింది. వలకు చిక్కిన మొసలి ఒకటే అనుకున్న జాలర్లకు ప్రాజెక్ట్లో వీటి ఆనవాళ్లు కనిపించాయి. ఇవి మాదు వరకు ఉంటాయని అంటున్నారు. దీంతో చేపలు వేటకు వెళ్లాలంటే మత్స్యకారులు భయపడుతున్నారు. పదుల సంఖ్యలో మొసళ్లు సంచరిస్తున్నాయని వెనకడుగు వేస్తున్నారు. అయితే పగటిపూట చేపల వేటకు వెళ్లినా వచ్చేవరకు ప్రాణా లు అరచేతిలో పెట్టుకుంటున్నామని అంటున్నారు. మరోవైపు ప్రాజెక్ట్ లోని మత్స్య సంపదను మొసళ్లు తినేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధికి పాటుపడాలి



ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)
ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధికి పాటుపడాలని రాష్ట్రీయ జనజాతి పర్దాన్ ఉద్దన్ సంఘటన్ జాతీయ ఉపాధ్యక్షుడు సిడాం రాంకిషన్, జిల్లా అధ్యక్షుడు మెస్రం శంకర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో ఉమ్మడి జిల్లా సమావేశం నిర్వహించి మాట్లాడారు. హీరా సుక్కా జయంతిని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. హీ రా సుక్కా జయంతిని అధికారికంగా నిర్వహించా లని ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లు, ఐటీడీఏ పీవో, ఎమ్మెల్యేలు, ఎంపీ, జిల్లా ఇన్చార్జి మంత్రి, సీఎంను కలిసి వినతిపత్రాలు ఇచ్చే షెడ్యూల్ను ఖరా రు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఉట్నూర్లో నిర్వహించనున్న సమావేశానికి ఆది వాసీ పర్దాన్ సమాజు చెందినవారంతా అధికసంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షుడు గేడం మాధ వ్, కోశాధికారి సెడ్మకి సుభాష్, డివిజన్ అధ్యక్షుడు మడావి దిగంభర్, నాయకులు ఆనంద్రవ్, భాస్కర్, దేవిదాస్, సత్యనారాయణ, శేషరావ్, యాదవ్, తానాజీ, అనసూయ, భారతీబాయి, గిరిజాబాయి తదితరులున్నారు.

# అనుమానాస్పదంగా ఒకరు మృతి



కౌటాల, జనవరి 9 (ప్రభాత సమాచారం)
మండలంలోని బోదంపల్లి గ్రామానికి చెందిన గుర్లె శ్రీకాంత్ (25) బుధవారం రాత్రి అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఎస్సై ఎన్. మధుకర్ కథనం ప్రకారం.. ఈనెల 1న శ్రీకాంత్ బైక్పై తన అత్తగారిల్లు అయిన కౌటాల మండలంలోని కన్నెపల్లికి వెళ్తున్నాడు. ఈక్రమంలో బైక్ అదుపు తప్పి కిందపడడంతో శ్రీకాంతు స్వల్ప గాయాలయ్యాయి. గత మూడురోజు లుగా జ్వరం రావడంతో అత్తారింట్లో ఉంటున్నాడు. చికిత్స నిమిత్తం బుధవారం రాత్రి కాగజ్‌నగర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. తన కుమారుడిని అత్తింటివారు దాడి చేసి చంపేశారని, మృతదేహంపై గాయాలు ఉన్నాయని తల్లి నానుబాయి ఫిర్యాదు చేసింది. ఈమేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా, మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య భాగ్య, కుమారుడు రాము, కుమార్తె శ్రీదివ్య ఉన్నారు.

# బీటౌన్ హీరోతో శ్రీలీల డేటింగ్

శ్రీలీల ఈ పేరు తెలియని వారు ఉండరు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్ని నెలల క్రితం వరకు వరుస ఫ్లాప్స్ చూసి.. ఇక శ్రీలీల పని అయిపోయింది అనుకున్నారు అంతా. కానీ, ఇటీవలే రిలీజైన 'పుష్ప 2'లో ఆమె చేసిన 'కిస్సిక్' సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా విపరీతమైన క్రేజ్‌ని సొంతం చేసుకుంది. ఈ సాంగ్ తర్వాత ఆమెను అంతా శ్రీలీలకు బదులు 'కిస్సిక్ లీల' అని పిలుస్తున్నారు. ఇదిలా ఉంటే.. శ్రీలీలకు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం నెట్టింట షేక్ చేసేస్తోంది. ఆమె ఓ బాలీవుడ్ హీరోతో డేటింగ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది శ్రీలీల తాజాగా ముంబైలో దర్శనమిచ్చింది. అక్కడ ఓ రెస్టారెంట్‌లో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్‌తో కలిసి కనిపించింది. వీరిద్దరూ రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మీడియాకి ఫోజులు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు వీరిద్దరూ కలుసుకోవడంపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వీరు ఇప్పుడు ఎందుకు కలుసుకున్నారు..? ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారా..? అంటూ చర్చించుకుంటున్నారు. అయితే, మూవీ విషయమై ఆమె ముంబైకి వెళ్లినట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నారు. అక్కడ అనుకోకుండా ఇబ్రహీంని కలుసుకుందని చెబుతున్నారు. అంతకు మించి వారిద్దరి మధ్యా ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని అంటున్నారు. అదే సమయంలో ఇబ్రహీం ఖాన్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇబ్రహీం సినిమాలో శ్రీలీలను నటిగా ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ గురించి చర్చల్లో భాగంగానే ఇద్దరూ కలిసినట్లు టాక్ వినిపిస్తోంది. మరోవైపు శ్రీలీల ప్రస్తుతం నితిన్‌తో కలిసి రాబిన్ హుడ్, పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. వీటితోపాటు R75 ప్రాజెక్ట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.







## సోషల్ మీడియాలో వేధింపులు

పోలీసులను ఆశ్రయించిన మరో నటి సోషల్ మీడియా ద్వారా వేధింపులు పెరిగిపోతున్నాయి. సామాన్యులతోపాటు పలువురు సెలబ్రిటీలు కూడా లైంగిక వేధింపులకు గురవుతున్నారు. మొన్నటికి మొన్న మలయాళీ బ్యూటీ హనీరోజ్.. సోషల్ మీడియా ద్వారా తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో నటికి కూడా అదే పరిస్థితి ఎదురైంది. కథానాయిక నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొంది. ఈ విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియా ద్వారా తనను ఇబ్బందికి గురిచేస్తూ, వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాదు తనను చంపేస్తానంటూ బెదిరింపు కామెంట్స్ పెడుతున్నట్లు తెలిపింది. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరింది. కాగా, నిధి అగర్వాల్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పాన్ ఇండియా చిత్రాల్లో మెరిసేందుకు సిద్ధమైంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో 'హరిహర వీరమల్లు', పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'రాజా సాబ్'లో నటిస్తోంది. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. ఇక ఈ రెండు చిత్రాలతోపాటు తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తోంది ఈ ఇస్మార్ట్ భామ.

## హారర్ కామెడీలో..

వచ్చే నాలుగేళ్ల కాలంలో ఎనిమిది హారర్ కామెడీ చిత్రాలు నిర్మించనున్నట్లు మ్యాడ్‌లాక్ ఫిల్మ్స్ సంస్థ ఇటీవల ప్రకటించింది. అందులో భాగంగా ఈ ఏడాది రెండు చిత్రాల నిర్మాణం ప్రారంభించిందీ సంస్థ. వాటిల్లో 'థామా' చిత్రం దీపావళికి, మరో సినిమా 'శక్తి షాలిని' డిసెంబర్ 31న విడుదల చేయాలనేది మ్యాడ్‌లాక్ ప్రణాళిక. 'థామా' చిత్రంలో ఆయుష్మాన్ ఖురానా, రష్మిక, నవాజుద్దీన్ సిద్ధిఖి, పరేశ్ రావెల్.. ఇలా భారీ తారాగణమే ఉంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. ఇక రెండో సినిమా 'శక్తి షాలిని'లో కియారా అద్వాణి కీలక పాత్ర పోషించనున్నారు. భారత జానపద కథల నుంచి స్ఫూర్తి పొంది తయారు చేసిన కథతో రూపుదిద్దుకొనే ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ షూటింగ్ ఏప్రిల్, మే నెలల్లో ప్రారంభం కానుంది. కియారా నటించిన తెలుగు చిత్రం 'గేమ్ ఛేంజర్' ఈ నెల 10న విడుదలవుతోంది.



## ఆసక్తి రేకెత్తిస్తున్న అనూ ఇమ్మాన్యుయేల్ లుక్

మజ్ను సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది అనూ ఇమ్మాన్యుయేల్. తెలుగులో గోపీచంద్, అల్లు అర్జున్, పవన్ కల్యాణ్, రవితేజ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ యూనెటెడ్ స్టేట్స్ భామ పాపులర్ సినిమాటోగ్రఫర్ ఆండ్రీవ్ బాబు దర్శకత్వంలో సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి బూమరాంగ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చీకట్లో ఉన్న ఓ ఇంటి ముందు డెడ్‌బాడీలు కనిపిస్తుండగా.. ఓ వ్యక్తి వాటి మధ్యలో నుంచి కుక్కను పట్టుకుని వస్తుండటం చూడొచ్చు. మరోవైపు అనూ ఇమ్మాన్యుయేల్ షాకింగ్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. మొత్తానికి ఈ సారి ఏదో సస్పెన్స్ స్టోరీతో పక్కా హిట్ కొట్టేందుకు రెడీ అవుతుందని అర్థమవుతోంది. ఈ చిత్రంతో ఆండ్రీవ్ బాబు దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఆండ్రీవ్ బాబు ఈ చిత్రానికి కెమెరామెన్‌గా కూడా పనిచేస్తుండటం విశేషం. యూనిక్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీలో శివ కందుకూరి లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెన్నెల కిశోర్, వైవా హర్ష ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మై 3 ఆర్ట్స్ బ్యానర్లపై లండన్ గణేశ్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ఊట్ల నిర్మిస్తున్నారు. సితార ఫిలిమ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్ పనులు చూసుకోనుంది.రెండు స్టోరీ లైన్స్ ఆధారంగా కర్మ థీమ్‌తో సమాంతరంగా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. లండన్‌లోని అందమైన లొకేషన్లలో కొనసాగుతోంది. ఆండ్రీవ్ బాబు రామ్ నటించిన కందిరీగ, ఎందుకంటే ప్రేమంటే, సాయి దుర్గ తేజ్ నటించిన తేజ్ ఐ లవ్ యూ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేశాడు. గతేడాది రవితేజతో కలిసి నటించిన రావణాసుర, కార్తీతో నటించిన జపాన్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో తన ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది అనూ ఇమ్మాన్యుయేల్.



## సెట్‌లో బాలకృష్ణను హత్తుకొని ఏడ్చిన చిన్నారి

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. కాగా ఈ సినిమా చివరి రోజు షూటింగ్‌లో భావోద్వేగపూరిత సన్నివేశం చోటుచేసుకుంది. డాకు మహారాజ్‌లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన వేద అగర్వాల్ తన నానాజీ (బాలకృష్ణ)కు వీడ్కోలు పలికే సమయం రావడంతో ఎమోషనల్ అయింది. కన్నీళ్లు పెట్టుకుంటున్న వేదను దగ్గరకు తీసుకొని ఓదార్చాడు బాలకృష్ణ. సెట్స్‌లో నటీనటుల మధ్య ఎలాంటి అనుబంధం ఉంటుందో కండ్లకు కట్టినట్టు చూపించే ఈ సీన్‌ను చూసి అక్కడున్నవాళ్లంతా భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



## శ్రద్ధాకపూర్ న్యూ హెయిర్ స్టైయిల్

తెలుగులో సూపర్ క్రేజ్‌తోపాటు మంచి ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్. ప్రభాస్‌తో కలిసి నటించిన సాహో చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. శ్రద్ధాకపూర్ ఓ వైపు గ్లామరస్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటుంది. గతేడాది స్త్రీ 2 సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ భామ నెట్టింట ఎంత చురుకుగా ఉంటుందో తెలిసిందే. తాజాగా శ్రద్ధాకపూర్ న్యూ హెయిర్ కట్ చేయించుకుంది. సెలూన్‌లో హెయిర్ స్టైల్ సెట్ చేయించుకున్న తర్వాత సెల్ఫీ దిగింది శ్రద్ధాకపూర్ . కొత్త సంవత్సరం.. కొత్త జుట్టు.. అంటూ న్యూ హెయిర్ స్టైల్‌కు క్యాప్షన్ ఇచ్చింది. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రద్ధాకపూర్ ఇలా కొత్త హెయిర్ స్టైల్ చేయించుకోవడం వెనుక సీక్రెట్ ఏమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. స్త్రీ 2 తర్వాత శ్రద్ధాకపూర్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.





## ఆడపులి అరాచకం

'రాచకొండ ఒక అడవి లాంటిదబ్బా.. ఈడ బలంతో పోరాడే పులులు, బలగంతో పోరాడే ఏనుగులు, ఎత్తుకు పై ఎత్తు వేసే గుంటనక్కలు, కాసుకుని కాటేసే విష సర్పాలు ఉంటాయి. వాటి మధ్య జరిగే పోరులో రక్త పాతాలే తప్ప రక్త సంబంధాలు ఉండవు' అంటూ సాగింది 'రాచరికం' చిత్రం ట్రైలర్. అప్సరా రాణి, విజయ్‌శంకర్, వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా ట్రైలర్‌ను దర్శకుడు మారుతి విడుదల చేశారు. విలేజ పొలిటికల్ రివెంజ్ డ్రామా ఇదని దర్శకద్వయం సురేశ్ చెప్పారు.



# పత్తి తేనె పూసిన కత్తి

## దూది రైతుల దు:ఖం

- పత్తి కొనుగోళ్లలో మాయా..!
- జిన్నింగ్ మిల్లుల్లో పత్తి నాణ్యతను నిర్ణయించేది దళారులే
- దళారుల గుప్పిట్లో అధికారులు
- మద్దతు ధర రూ.100 తగ్గించిన సీసీఐ
- పత్తి ఏరితే కిలోకు రూ.18 డిమాండ్
- దిక్కుతోచని స్థితిలో పత్తి రైతు
- ఊరించి.. ఊసూరుమనిపించి..
- పత్తి ధర తగ్గడంపై అనుమానాలు
- తెల్ల బంగారం ధరలు పతనమవడంతో తల్లడిల్లిపోతున్న రైతులు
- మంచిర్యాల జిల్లా తాండూర్‌లో మిల్లు యజమానులు దళారులకు కొమ్ము కాస్తున్నారని రైతుల ఆందోళన

(ప్రభాత సమాచారం, ప్రతినిధి)

రైతులు తెచ్చిన పత్తి కొనాలా వద్ద అనేది వ్యాపారి దయా దాక్షిణ్యాలపైనే ఆధారపడి నడుస్తోంది. వ్యాపారులు ఇచ్చే కమీషన్లకు ఆశపడి వారి చెప్పిందే వేదంగా అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. రైతులు అమ్మేందుకు తెచ్చే పత్తిని కొనేందుకు తేమ ఎక్కువగా ఉందనో.. నాణ్యత సరిగా లేదనో పత్తిని కొనాలా వద్ద అనేది వ్యాపారులు నిర్ణయిస్తుంటే అక్కడే ఉన్న అధికారులు రైతులకు ఏమాత్రం న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టడం లేదు. మామూళ్ల మత్తులో ఉండే సీసీఐ అధికారులు వ్యాపారులు చెప్పిందే వేదంగా వ్యవహారిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కళ్లెదుటే రైతులు ఆందోళన పడుతుంటే అధికారులు మాత్రం వ్యాపారులకు లాభాలను తెచ్చిపెడుతున్నారు. పత్తిలో తేమతోపాటు నాణ్యతను గుర్తించాల్సింది.. సీసీఐ అధికారులపై ఉంటుంది.. కాని ఆసిఫాబాద్ జిన్నింగ్ మిల్లుల్లో పత్తిలోని తేమ, పత్తి నాణ్యత పేరుతో దళారి ధర నిర్ణయిస్తున్నాడు. పత్తిని ఇక్కడి జిన్నింగ్లో కొనాలా వద్ద అనేది దళారి ఇష్టప్రకారమే జరుగుతోంది.. రైతులు ఎంతో కష్టపడి పండించి వాహనాల్లో పత్తిని తీసుకువచ్చి రెండు మూడు రోజుల పాటు జిన్నింగ్ మిల్లుల వద్ద పత్తిని అమ్మేందుకు పడిగాపులుకాసి, చివరికి జిన్నింగ్లోనికి వెళ్లాక పత్తిని అధికారులు కొంటారన్న గ్యారంటే కనిపించటం లేదు.. దళారికి నచ్చిన ధరకు పత్తిని అమ్మితేనే కొంటారు. లేకుంటే పత్తిలో తేమ ఉందనో.. నాణ్యత సరిగా లేదనో సాకులు చూపించి తిరస్కరిస్తున్నారు. అధికారుల అండదండలు వ్యాపారులకు పుష్కలంగా ఉండంతో రోజుకు పదుల సంఖ్యలో రైతులు జిన్నింగ్లలో మోసపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో దళారులే గ్రామాల్లోనికి వెళ్లి రైతుల వద్ద అక్కడే తక్కువ రేటు మాట్లాడుకొని ఆ రైతు పట్టాపాస్పుస్తకం పైనే ప్రభుత్వం నిర్వయించిన ధరకు పత్తిని అమ్ముకుంటున్నారు.

### అధికారుల సంపూర్ణ సహకారం వ్యాపారులకే...

పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చూడాలి దళారుల ప్రమేయం లేకుండా పత్తి కొనుగోళ్లను చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామంటూ.. ఉన్నతాధికారులు చేసే సమీక్ష సమావేశాలు.. ప్రకటనలన్నీ రైతులను మభ్యపెట్టేందుకేనని.. జిన్నింగ్లలో జరుగుతున్న తతంగాన్ని బట్టిచూస్తే అర్థమవుతోంది. జిన్నింగ్ నిర్వహకులు ఏర్పాటు చేసుకున్న వ్యక్తులే (దళారులు) పత్తిలోని తేమ, నాణ్యతను తేలుస్తున్నారు. పత్తిని. కొనుగోలు చేయాలా వద్ద అనేది నిర్ణయిస్తున్నారు. సాక్షాత్తు జిల్లా కేంద్రంలోని జిన్నింగ్ మిల్లులోనే బహిరంగంగా జిన్నింగ్లలో రైతులు దోపిడికి గురవుతుంటే ఏ ఒక్క ఉన్నతాధికారి కూడా పట్టించుకోవటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. జిన్నింగ్ మిల్లుల్లో దళారులు చెప్పినట్లు నడుచుకోవటమే సీసీఐ అధికారుల బాధ్యతగా మారిపోయింది.

### పత్తి కొనుగోలుకు పడిగాపులు

**తాండూర్ :** సీసీఐ అధికారులు, జిన్నింగు మిల్లు యజమానులు దళారులకు కొమ్ము కాస్తున్నారని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రేపల్లెవాడలోని జిన్నింగు మిల్లు యజమానులతో వాగ్వాదానికి దిగారు. రైతులు మాట్లాడుతూ పత్తి మిల్లు వద్ద రైతుల కంటే వ్యాపారులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీఐ ద్వారా మద్దతు ధర వస్తుందని వెళితే దళారులతో కుమ్మక్కై తమ వాహనాలను మూడు రోజులు పక్కన పెట్టి దళారుల వాహనాలను ముందుకు పంపి రోజుకు ట్రిప్పుల అవకాశం ఇస్తున్నారని తెలిపారు. రెండో శనివారం, ఆదివారం పండగ ఇలా నాలుగు రోజులు సెలవు వస్తున్నాయని, దీంతో ఏం చేయాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అందుబాటులో లేరని, ఫోన్లు లేపడం లేదని పేర్కొన్నారు. జిన్నింగు మిల్లు యజమానిని నిలదీస్తే మా ఇష్టమని, తమకు సంబంధించిన వాహనాలను ముందు పంపుతామని నిర్లక్ష్యంగా సమాధానాలు చెబుతున్నారన్నారు.



## ‘ముక్కోటి’కి ముస్తాబు



ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)

హిందూ సంప్రదాయంలో దాదాపు ప్రతీ పండుగను చాంద్రమానం ప్రకారం జరుపుకొంటారు. అయితే వైకుంఠ ఏకాదశిని మాత్రం సూర్యుడి కదలికల ఆధారంగా జరుపుకోవడం విశేషం. దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి సూర్యుడు ప్రవేశించిన రోజే ముక్కోటి ఏకాదశిని నిర్వహిస్తారు. ఈ పర్వదినం నాడే ముక్కోటి దేవతలంతా శ్రీమహావిష్ణువును దర్శించుకోవడానికి ఉత్తర ద్వారం ద్వారా వెళ్లినట్లు పురాణాలు చెబుతున్నాయి. అందుకే ఉత్తర ద్వారం ద్వారా శ్రీమహావిష్ణువును దర్శించుకుంటే ముక్తి లభిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. అందుకే ఏకాదశి రోజున వైష్ణవాలయాలకు భక్తులు బారులు తీరుతారు.

## ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని మండలంలోని యాపల్గూడ 2వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ నితిక పంత్ సూచించారు. శిక్షణ తీసుకున్న 412 మంది కానిస్టేబుళ్లు బుధవారం సాయంత్రం బెటాలియన్‌లో రిపోర్టు చేశారు. దీంతో గురువారం వారితో సమావేశం నిర్వహించి వారి విధుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తలకు హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో బె టాలియన్ అడిషనల్ కమాండెంట్ ఎన్. పెద్దబాబు, అసిస్టెంట్ కమాండెంట్ చౌహాన్, ఏజే పీ నారాయణ, దేవిదాస్ రాథోడ్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సుభాషిణి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరిస్తాం



మేవా, టీఎస్పీటిఏ క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్
నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

నిర్మల్, జనవరి 9 (ప్రభాత సమాచారం)

జిల్లాలోని మైనారిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు.గురువారం రాత్రి డిసిసి క్యాంపు కార్యాలయంలో మేవా,టిఎస్పిటిఏ 2025 క్యాలెండర్లను శ్రీహరి రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మైనారిటీ ఉద్యోగులు తమ సమస్యలను తన దృష్టికి తెచ్చినట్లయితే తప్పకుండా వాటి పరిష్కారానికి తనవంతు కృషి ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లాలో మేవా, టీఎస్పీటిఏ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడు ముందంజలో ఉందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల పట్ల జరుగుతున్న అవినీతి, అన్యాయాలను నిటారుగా నిలబడి పోరాడే ఏకైక సంఘం టిఎస్పిటిఏ, మేవా అని స్పష్టం చేశారు. మైనారిటీ ఉద్యోగు లే కాకుండా అందరి సమస్యల పరిష్కారంలో సామాజిక స్పృహతో ముందుకు వెళ్లే సంఘమని కొనియాడారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సైతం మేవా 2025 క్యాలెండర్‌ను కలెక్టరేట్ భవనంలోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేవా ఉద్యోగుల సమస్యల సాధనలో ముందు ఉందని ఇదే విధానాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజహార్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ ఇంచార్జి ఫాజిల్ హాష్మీ,మేవా టిఎస్పిటిఏ జిల్లా అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ,ప్రధాన కార్యదర్శి కలీముద్దీన్, జిల్లా టిఎస్పిటిఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాజిద్ మిరాజ్, రాష్ట్ర బాధ్యులు జడ్ హెచ్ మసూద్, మక్సుద్ అహమద్, మసి ఉద్దీన్, అమీన్ ఉద్దీన్ మొయినోద్దీన్, అబ్దుల్ బారి, జమాల్, సాజిద్ మొ హి ఉద్దీన్, అయ్యుబ్ ఖాన్, షకీల్ అహ్మద్ సిద్దిఖీ, అబ్దుల్ వహీద్, సయ్యద్ ఆరిఫ్, అబ్దుల్ అలీం, ఇస్తి యాఖ్ అలి, శేఖ్ మీరా, ఎండి లయిఖ్, మొహమ్మద్ మోహియోద్దీన్ తానూర్ ,మాజిద్ మొహి ఉద్దీన్, శేఖ్ ఫాజిల్, సమ్యద్ సర్ఫరాజ్, మహ్మద్ ఆసిఫ్, మహ్మద్ జాకిర్, అబ్దుల్ రషీద్, ఫరీదా తస్నీమ్, అర్షియా సుల్తానా, శగుప్తా తదితరులు పాల్గొన్నారు.





## బావాపూర్(ఆర్)లో కాకతీయుల ఆనవాళ్లు

ఖానాపూర్, జనవరి 9 (ప్రభాత సమాచారం)

మండలంలోని బావాపూర్ (ఆర్) గ్రామ శివారులో కాకతీయ అనంతర కాలానికి సంబంధించిన చారిత్రక ఆనవాళ్లను గుర్తించారు. ప్రముఖ చరిత్ర పరిశోధకుడు కరిపె రాజ్‌కుమార్ గ్రామ శివారులో గురువారం పర్యటించారు. పలు ఆనవాళ్లను గుర్తించారు. ఈ ప్రాంతంలో అత్యంత అరుదైన ప్రాచీన గణపతి శిల్పాన్ని గుర్తించారు. ఈ శిల్పం లలితాసనం, చతుర్భుజుడు, అంకుశం, గొడ్డలి, దంతం, ఉండ్రాళ్లతో చేతులు, ఉదరంపై నాగబంధం ఉన్నాయని వివరించా రు. వీటి ఆధారంగా ఇవి ముమ్మాటికీ కాకతీయుల అనంతర కాలానికి సంబంధించినవిగా చెప్పవచ్చని తెలిపారు. మరిన్ని ఆనవాళ్లు ఉన్నప్పటికీ గు ర్తించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉండే ఖానాపూర్ ప్రాంత అడవుల్లో ప్రాచీన విగ్రహాలు, కట్టడాలు చాలా ఉన్నాయని, వాటిని ఆర్కియాలజీ శాఖ వారు వెలికి తీసి నేటి తరానికి తెలియజేయాలని కోరారు.



# క్రీడలతో మానసిక ప్రశాంతత

■ అట్టహాసంగా ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ, ■ మానసిక, శారీరక దృఢత్వాన్ని క్రీడల వల్ల సాధించవచ్చు
■ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ■ స్ఫూర్తిని కలిగి ఉండాలి ■ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం
■ అట్టహాసంగా వార్షిక జిల్లా పోలీసు క్రీడలు ప్రారంభం ■ మూడు రోజులపాటు కొనసాగనన్న క్రీడా పోటీలు
■ వాలీబాల్, క్రికెట్ క్రీడలను ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ






**ఆదిలాబాద్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
అనునిత్యం పోలీసు విధులలో నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించారు. గురువారం పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. అనంతరం పరేడ్ మైదానంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ వెంకటి ఆధ్వర్యంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాలోని ఐదు బృందాలుగా ఉన్నటువంటి డిఎఆర్ ఈగల్స్, క్యూఆర్టి విక్టర్స్, ఆదిలాబాద్ స్ట్రైకర్స్, ఉట్నూర్ చాలెంజర్స్, హెచ్ జి హంటర్స్ లుగా ఉంటూ చక్కటి పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేశారు. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్నటు వంటి శాంతి కపోతాలను, బెలూన్లను గాలిలోకి వదిలి జిల్లా పోలీసు వార్షిక క్రీడలను ప్రారంభించారు. అదేవిధంగా క్రీడాజ్యోతిని క్రీడాకారులైనటువంటి వారు పరిట మైదానం చుట్టూ తిరిగి ముఖ్య అతిథులకు అందజేయగా వారు క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం అదనపు ఎస్పి బి సురేంద్రావు క్రీడాకారులచే ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిష్పక్షపాతంగా క్రీడలను ఆడతామని ప్రతిజ్ఞ చేశారు.

## శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలి..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటగా క్రీడా పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తూ, క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ప్రతిరోజు నిర్వహించే పోలీసు విధులు అయినటువంటి బందోబస్తులు, క్రైమ్ డిటెక్షన్లు, ఉద్యోగం, లాంటి విధులకు ఆటవిడుపుగా ఇలాంటి పోలీసు క్రీడా పోటీలు నిర్వహిస్తారని వాటిలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందవలసిందిగా తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి పోటీల్లో పాల్గొని సిబ్బంది తమ తీయటి గుర్తులను వచ్చే సంవత్సరం వరకు గుర్తుచేసుకోవచ్చు అని తెలిపారు.







## మూడురోజులపాటు క్రీడా పోటీలు..

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు అనునిత్యం వివిధ రకాలైనటువంటి విధులలో నిమగ్నమై ఉంటారని వాటిని మరచిపోతూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందోత్సవాల మధ్య ఈ వార్షిక క్రీడల పోటీలలో ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా తెలిపారు. పోలీసుల ప్రతి రోజు శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నియంత్రణ మరియు పరిశోధన, బందోబస్తులు ఇలాంటి విధులలో నిమగ్నమై ఉంటారని వారందరూ ఎలాంటి క్రీడలలో పాల్గొనడం వల్ల మంచి క్రీడా స్ఫూర్తి పెరగడం జరుగుతుందని తెలిపారు. వాలీబాల్ క్రికెట్ క్రీడలను జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు. ఈ క్రీడలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు అందులో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్, క్యారం చెస్ లాంటి అంశాలలో ఈ క్రీడలను నిర్వహించను న్నట్లు తెలిపారు.

## పోలీసు సిబ్బంది అందరికీ టీబీ పరీక్షలు..

అనునిత్యం పోలీసు విధులలో నిమగ్నమై ఉండే జిల్లా పోలీసు సిబ్బందికి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి టీబీ పరీక్షలను ప్రారంభించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ పరీక్షలలో పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్రావు, ఉట్నూర్ ఎఎస్పీ కాజల్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హసిబిల్లా, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఇన్స్పెక్టర్లు,ఎస్సైలు, జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

---

## అటవీ హక్కుల చట్టాలపై అవగాహన సదస్సులో పాల్గొన్న

# ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
అటవీ హక్కు చట్టలపై నాగార్జున సాగర్‌లో బుధవారం జరిగిన అవగాహన, శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అటవీ హక్కు చట్టాలపై ప్రశాంగించి శిక్షణార్థులకు అవగాహన కల్పించారు. చట్టాల పై సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ ఎస్సీ శాఖ కో-ఆర్డినేటర్ కొప్పుల రాజు, ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు మేధావులు పాల్గొన్నారు.



---




# ఇసుక రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు

**ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించండి అధికారులకు నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశం**

**నిర్మల్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణ నియంత్రణ, ధరణి దరఖాస్తుల పరిష్కారం, తదితర రెవిన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేయాలనీ సూచించారు. మండలాల వారీగా నది, వాగులు వంటి ఇసుక అందుబాటులో ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, రహదారులు, భవనాలు, సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలు వంటి వాటికి ప్రభుత్వ రికార్డులను పరిశీలించి ఇసుక అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలు, వాణిజ్య తదితర వాటికి రుసుము చెల్లించిన వారికే ఇసుక రవాణా కు అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణ జరుగకుండా గుర్తించిన ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ప్రధాన రహదారులపై తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ, తహసీల్దార్ లు సమన్వయంతో అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలను గుర్తించి సీజ్ చేయాలనీ, భారీ జరిమానాలు విధించడంతో పాటు సంబంధిత వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలనీ ఆదేశించారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖల అధికారులు ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని సూచించారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మొత్తమ్ 1665 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలలో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, దేవాదాయ, అటవీ, వక్స్ తదితర భూములను సర్వే నెంబర్ల వారీగా రికార్డులను సిద్ధం చేయాలనీ ఆదేశించారు. కోర్టు కేసులకు సంబందించిన రిపోర్టులను అందజేయాలన్నారు. అలాగే మండలాల వారిగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఆర్డీఓ లు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ సుదర్శన్, ఈడిఎం నదీమ్, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

---

# నాణ్యమైన భోజనం అందించాలి



**తాండూర్, జనవరి 9 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థినుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి సమస్యలను తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీరు, భోజనం అందించాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. తహసీల్దార్ ఇమ్రాన్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో మల్లేశం, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఆర్ఐ మహ్మద్ అజాదొద్దీన్, ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు ఉన్నారు అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో తగిన సౌకర్యాలు లేనందున కలెక్టర్ మాదారం టౌన్‌షిప్‌లో ఉన్న సింగరేణి పాఠశాల భవనం, సీఐఎస్ఎఫ్ క్యాంపు భవనాన్ని పరిశీలించారు. సింగరేణి సీఎండీతో మాట్లాడి తాండూర్‌లో అద్దె భవనంలో కొనసాగుతున్న జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలను మాదారంలోకి మారుస్తామని తెలిపారు. ఎస్ఐ సౌజన్య, తదితరులు ఉన్నారు.